# జాతీయ సారస్ ఉత్సవంలో అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

**విజయవాడ కార్పొరేషన్,అక్టోబరు 25, ప్రభాతవార్త :** జాతీయ సరస్ ఉత్సవంలో సందర్శకులు,స్టాళ్ళ నిర్వాహకులకు అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఫైర్ అధికారులు తెలిపారు. భవానీపురం లోని పున్నమి ఘాట్ వద్ద నిర్వహిస్తున్న జాతీయ సరస్ ఉత్సవ ప్రాంగణంలో అగ్ని మాపక భద్రతా చర్యలను నిరంతరం పర్యవేక్షిస్తూ,ప్రమాదాల నివారణకు సులభంగా చేరుకునేందుకు మార్గాలను ఖాళీగా ఉంచడం,వంట ప్రాంతాల్లో అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచడం,గ్యాస్ సిలెండర్లను సురక్షితంగా ఏర్పాటు చేయడం వంటి అంశాలపై ప్రత్యేకంగా వివరించారు. అగ్నిప్రమాదం సంభవించినపుపడు వెంటనే స్పందించడం,సంబంధిత అగ్నిమాపక సిబ్బందికి సామాచారం అందించడం,సందర్శకులను సురక్షిత ప్రాంతాలకు తరలించడం వంటి చర్యలపై సూచనలు అందించారు. ఉత్సవ ప్రాంగణంలో



అవసరమైన ముందస్థు జాగ్రత్తలు వివరిస్తున్నామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫైర్ సర్వీసెస్ పివి రమణ,ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ,మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన ,అగ్నిమాపక సేవల శాఖ అథ్వర్యంలో,విజయవాడ నగరపాలక సంస్థ ఫైర్ ప్రివెన్షన్ వింగ్ సమన్వయంతో ఈ అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉత్సవంలో పాల్గొంటున్న వివిధ రాష్ట్రాల స్టాళ్ళ నిర్వాహకులు,ఆతహార విక్రయదారులు,ఉత్సవ నిర్వహణ సిబ్బందికి అగ్నిప్రమాదాల నివారణ,భద్రతా ప్రమాణాలపై ప్రతిరోజు అవగాహన కల్పిస్తున్నారు.అధిక ఉష్ణోగ్రతలు,ఆహార తయారీ ప్రాంతాల్లో ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల వినియోగం,పెద్ద సంఖ్యలో సందర్శకుల రాకపోకలను దృష్టిలో ఉంచుకొని అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎల్పిజి సిలిండర్ల సురక్షిత వినియోగం,గ్యాస్ లీకేజి గుర్తాంపు,వంట ప్రాంతాల్లో భద్రతా ప్రమాణాలు, అగ్ని మాపక పరికరాల వినియోగం, అత్య వసర పరిస్థితుల్లో అనుసరించాల్సిన విధానాలపై అవగాహన కల్పించారు. అగ్నిమాపక వాహనాలు అత్యవసర పరిస్థితుల్లో సంఘటనా స్థలానికి సమగ్ర అగ్నిమాపక భద్రతా ఏర్పాట్లలో భాగంగా మొత్తం ఐదు అగ్నిమాపక వాహనాలు,20 మంది అధికారులు,60 మంది శిక్షణ పొందిన అగ్నిమాపక సిబ్బందిని వివిధ ప్రాంతాల్లో విధుల్లో నియమించామన్నారు. అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అవసరమైన సిబ్బంది,పరికరాలను అందుబాటులో ఉంచడంతో పాటు భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న సరస్ ఉత్సవానికి వివిధ రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో సందర్శకులు,వ్యాపారులు తరలివస్తున్న నేపథ్యంలో రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన, అగ్నిమాపక సేవల శాఖ,విజయవాడ నగరపాలక సంస్థ ఫైర్ ప్రివెన్షన్ వింగ్ సమన్వయంతో ప్రతి రోజు అవగాహనా కార్యక్రమాలు, భద్రతా పర్యవేక్షణ కొనసాగిస్తున్నా యని అధికారులు తెలిపారు. సందర్శకులు,స్టాళ్ళ నిర్వాహకులు ఉత్సవ నిర్వాహకులకు సురక్షిత వాతావరణం కల్పించేందుకు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్,రామారావు,క్రాంతిలు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ల ధరల మోత తో గృహిణుల విలవిల

### బ్లాక్‌లో సిలిండర్ ధర 2000 మాత్రమే

**ఎ కొండూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మైలవరం నియోజకవర్గాల్లో భారత్ గ్యాస్ ఇండియన్ గ్యాస్ విస్సన్నపేట గంపలగూడెం మండలాల్లో హెచ్.పీ గ్యాస్ ధరల సిలిండర్ల మోతతో సామాన్య మధ్యతరగతి వినియోగదారులు మహిళలు ఒక్కో సిలిండర్‌ను రూ.1,150 వరకు ఆయా కంపెనీల వాహనదారులు విక్రయిస్తుండగా ఇక విస్సన్నపేట గంపలగూడెం ప్రాంత మండలాల్లోని హెచ్.పి గ్యాస్ కంపెనీ నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు విక్రయిస్తూ పేద గృహ వినియోగదారులకు తీరని నష్టం కలిగిస్తున్నారని తిరువూరు మైలవరం నియోజకవర్గాల్లోనే గ్యాస్ వినియోగదారులు గంపలగూడెం విస్సన్నపేట మండలాల్లోని హెచ్.పి గ్యాస్ వినియోగదారులు లబోదిబోమంటున్నారు. తిరువూరు మైలవరం విస్సన్నపేట గంపలగూడెం మండలంలోని ఆయా గ్యాస్ కంపెనీల దారులు వారి ఇష్టానుసారంగా గ్యాస్ సిలిండర్లను నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు విక్రయించి పేద వినియోగదారులను పేద గృహిణులను మోసం చేస్తున్నా.. సంబంధిత శాఖ అధికారులు గానీ పట్టించుకోకపోవడం పట్ల పేద గృహిణులు వినియోగదారులు ఆయా శాఖల అధికారుల ఉదాసీన వైఖరి నిర్లిప్త వైఖరిని తీవ్రంగా విమర్శించారు కూటమి ప్రభుత్వంలో సార్వత్రిక ఎన్నికల సమయంలో ఉచిత గ్యాస్ సిలిండర్ లంటూ సూపర్ సిక్స్ పథకాల్లో ప్రచార ఆర్భాటం తప్ప తీరా వచ్చాక గ్యాస్ సిలిండర్లకు బ్యాంకుల్లో నగదు జమ కావడం లేదని ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం ఉత్తిత్తి పథకంగా మారిందని పౌరులు వినియోగదారులు సూపర్ సిక్స్ పథకాలు దేనికని గ్యాస్ వినియోగదారులు తీవ్రంగా ఆక్షేపిస్తున్నారు. ఇకనైనా తిరువూరు మైలవరం విస్సన్నపేట గంపలగూడెం మండలాల్లోనే ఆయా గ్యాస్ కంపెనీలపై దాడులు జరిపి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం గ్యాస్ సిలిండర్లను వినియోగదారులకు అందించే విధంగా ఉచిత గ్యాస్ సిలిండర్ల నగదు ఆయా బ్యాంకుల్లో జమ అయ్యే విధంగా చర్యలు తీసుకొని ఆదుకోవాలని అలాగే జిల్లా జాయింట్ కలెక్టర్లు మండల తహసీల్దారులు ఈ చర్యలు కంపెనీలపై తరచూ నిఘా ఉంచి సక్రమ వినియోగం జరిగే విధంగా ప్రభుత్వ ధర ప్రకారం సిలిండర్లు విక్రయించే విధంగా చర్యలు తీసుకొని ఆదుకోవాలని తిరువూరు మైలవరం విసన్నపేట గంపలగూడెం ప్రాంతాల వినియోగదారులు విజ్ఞప్తి చేశారు.

# వికలాంగులకు కోఆప్షన్ సభ్యులుగా అవకాశం కల్పించాలి

**విజయవాడ, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు కోఆప్షన్ సభ్యులుగా అవకాశం కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ అమలుకోసం జీఓ జారీ చేయాలని సుప్రీం కోర్టు న్యాయవాది, ధర్మాసమస్థాపక సొసైటీ అధ్యక్షులు చెన్నె శరత్బాబు,



విజువల్లీ చాల్లెంజుడ్ వైల్లి ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు కొరైపాటి రవీంద్రబాబు డిమాండ్ చేశారు. అదివారం విజయవాడలో చట్టసభలలో వికాలంగుల ప్రాతినిధ్యం అనే అంశంపై రాజకీయ పార్టీలతో జరిగిన చర్చావేదికలో వారు మాట్లాడుతూ ఎస్సీ, బీసీ, మైనారిటీ మహిళా కమిషన్ల తరహాలోనే నిబంధనల ప్రకారం రాష్ట్ర వికలాంగుల కమిషనర్ గా సమస్యలపై సమగ్ర అవగాహన, అనుభవం ఉన్న వికలాంగుల వర్గానికి చెందిన వ్యక్తినే నియమించాలని, 2016 చట్టబద్ధ నిబంధనలకు అనుగుణంగా రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర సలహా మండలి తో పాటు ప్రతి జిల్లా స్థాయిలో జిల్లా స్థాయి సలహా మండళ్లను వెంటనే ఏర్పాటు చేసి, వికలాంగులు ఎదుర్కొంటున్న సంక్షేమ, విద్యా, ఉపాధి, రక్షణ, పెన్షన్ల సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో రాజకీయ నేతలు కొల్లి నాగేశ్వరరావు, జోజి బాబు, జాకోబ్,రఘు

# దీపావళి టపాసుల దుకాణాల్లో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

**గుంటూరు క్రైమ్, అక్టోబర్ 25,ప్రభాతవార్త :** రాబోయే దీపావళి పండుగ నేపథ్యంలో అగ్ని ప్రమాదాల నివారణకు గుంటూరు జిల్లా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు తాడేపల్లి, మంగళగిరి రూరల్, నగరంపాలెం పోలీస్ స్టేషన్ల పరిధిలోని టపాసుల హోల్‌సేల్, రిటైల్ విక్రయ కేంద్రాలు, టపాసులు నిల్వ ఉంచే ప్రదేశాల్లో ఆదివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణాలకు సంబంధించిన అనుమతులు, అగ్నిమాపక భద్రతా ఏర్పాట్లు, ఇతర భద్రతా ప్రమాణాలను పోలీసులు పరిశీలించారు. టపాసుల నిల్వ, విక్రయాల సమయంలో నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అగ్నిమాపక భద్రతకు ప్రాధాన్యమివ్వాలని దుకాణ యజమానులకు సూచించారు. అనుమతులు లేకుండా టపాసులు నిల్వ చేయడం, భద్రతా నిబంధనలను ఉల్లంఘించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# విజయవాడ వార్త

# అర్నబ్ తుఫాను ముప్పు నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తం

**ఏలాంటి ప్రాణ,ఆస్తి నష్టం జరక్కుండా కట్టుదిట్టమైన ముందస్తు చర్యలు**

**ఉధృతంగా గాలులు వీచే అవకాశమున్నందున ముందు జాగ్రత్తలు**

**కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ (91549 70454) ఏర్పాటువి**

జయవాడ, అక్టోబరు 25 (ప్రభాతవార్త) : ఆర్నబ్ తుఫాను ప్రభావంతో జిల్లాలో పెనుగాలులతో పాటు భారీ వర్షాల ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు సహాయక, రక్షణ చర్యలను ముమ్మరం చేయాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. జిల్లాలో తుఫాను ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, విద్యుత్, పౌరసరఫరాలు,వైద్య, జలవనరులు తదితర శాఖల జిల్లా అధికారులతో ఆదివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈదురుగాలుల తీవ్రత ఎక్కువగా ఉండేఅవకాశం ఉన్నందున రోడ్ల పక్కన ఉన్న భారీ హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలను తక్షణమేతొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. హోర్డింగ్‌ల ఫ్రేమ్‌లపై ఉన్నఫ్లెక్సీలను తొలగించి ఖాళీగా ఉంచాలని, జోన్ల వారీగా తొలగింపు నివేదికలనుసమర్పించాలని స్పష్టం చేశారు. కొండ ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలు, పాతభవనాలు, శిథిలావస్థకు చేరిన ఇళ్లలో నివసిస్తున్న వారిని ముందుగానే గుర్తించిసురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అవసరమైనపునరావాస కేంద్రాలుగా విద్యాసంస్థల భవనాలు, ఫంక్షన్ హాళ్లను సిద్ధంచేయాలని సూచించారు. తుఫాను ప్రభావిత పరిస్థితుల్లో గర్భిణులు, బాలింతలు,చిన్నపిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఎలాంటిఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని వైద్యాధికారులనుకలెక్టర్ ఆదేశించారు. అత్యవసర వైద్య సేవలు అందించేందుకు అంబులెన్సులను వికేంద్రీకరించి అన్ని డివిజన్లు, మండలాల్లో అందుబాటులో ఉంచాలని సూచించారు.విద్యుత్ సామాగ్రిని అవసరమైన ప్రదేశాల్లో ముందుగా డంప్ చేసుకోవాలనివిద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా తిరువూరు, విస్సన్నపేట,జగ్గయ్యపేట ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు.

మండల స్థాయిలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లు సిద్ధం:

ప్రతి మండల కేంద్రంలో రోడ్ల క్లియరెన్స్, విద్యుత్ పునరుద్ధరణ,అగ్నిమాపక, పోలీస్, రెవెన్యూ శాఖల సమన్వయంతో అత్యవసర స్పందన బృందాలనుసిద్ధంగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. ఈదురుగాలుల కారణంగా చెట్లు లేదావిద్యుత్ స్తంభాలు నేలకొరిగిన సందర్భాల్లో గరిష్టంగా అరగంటలో రహదారులనుక్లియర్ చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేలా చర్యలు చేపట్టాలనిస్పష్టం చేశారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడినా ప్రజలకు తాగునీటిసమస్య తలెత్తకుండా అన్ని తాగునీటి ప్లాంట్ల వద్ద తగినన్ని డీజిల్‌జనరేటర్లను సిద్ధంగా ఉంచాలని సూచించారు. అవసరమైన అత్యవసర సేవలునిరంతరాయంగా కొనసాగేందుకు సంబంధిత శాఖలు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలనిఆదేశించారు.

**ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

జిల్లాలో తుఫాను పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించేందుకు ప్రత్యేకకమాండ్ కంట్రోల్ రూమ్‌ను యాక్టివేట్ చేసినట్లు తెలిపారు. మండల స్థాయిస్పందన బృందాల వివరాలు, సహాయక నంబర్లను ప్రజలకు అందుబాటులో ఉంచేలా చర్యలుచేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు ఆందోళన చెందకుండా అప్రమత్తంగాఉండాలని కలెక్టర్ సూచించారు. అత్యవసర సహాయం అవసరమైనప్పుడు స్థానికవార్డు లేదా గ్రామ సచివాలయ సిబ్బందిని సంప్రదించాలని, అలాగే కలెక్టరేట్‌కంట్రోల్ రూమ్ నంబర్ 91549 70454 కు సమాచారం అందించాలని కోరారు. తుఫానునేపథ్యంలో ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ జిల్లా యంత్రాంగానికిసహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# స్ట్రాంగ్ రూమ్,ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీఓ కుమార్

**తిరువూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** తిరువూరు మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు చేపడుతున్న ఏర్పాట్లను తిరువూరు రెవెన్యూ డివిజన్ అధికారి ఏ.కుమార్ పరిశీలించారు. తొలుత తిరువూరు పట్టణంలోని జడ్పీ గర్ల్స్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ మరియు ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని కొన్ని కారణాల దృష్ట్యా వాటిని వాహనీ కాలేజీకి మార్చడం



జరిగింది. ఈ నేపథ్యంలో వాహనీ కాలేజీలో నూతనంగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని ఆర్డీఓ ఏ. కుమార్ క్షేత్రస్థాయిలో పరిశీలించి అక్కడ చేపట్టిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచే ఎన్నికల సామగ్రి, ఈవీఎంలు లేదా బ్యాలెట్ సంబంధిత సామగ్రి భద్రతకు తీసుకోవాల్సిన చర్యలు ఓట్ల లెక్కింపు కేంద్రంలో ఏర్పాటు చేయాల్సిన మోలిక సదుపాయాలు అధికారులకు మరియు సిబ్బందికి కల్పించాల్సిన సౌకర్యాలు ఎన్నికల విధుల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఎన్నికల నియమ నిబంధనలకు అనుగుణంగా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఓట్ల లెక్కింపు సమయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు పూర్తి చేయాలని కౌంటింగ్ హాల్‌లో అవసరమైన సదుపాయాలు కల్పించాలని ఎన్నికల సిబ్బంది విధులు సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తిరువూరు మున్సిపల్ కమిషనర్‌కి మరియు సంబంధిత ఎన్నికల అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత క్రమశిక్షణ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ స్ట్రాంగ్ రూమ్ మరియు ఓట్ల లెక్కింపు కేంద్రానికి సంబంధించిన ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని ఆర్డీఓ ఏ.కుమార్ సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో తిరువూరు మున్సిపల్ కమిషనర్ సంబంధిత ఎన్నికల అధికారులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పురుషులతోపాటు సమాన ప్రాతినిధ్యంతో మహిళా కమిటీల ఏర్పాటు

విజయవాడ, అక్టోబరు 25 (ప్రభాతవార్త): రాష్ట్ర ప్రభుత్వ మహిళా ఉద్యోగులహక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం, సాధికారతే లక్ష్యంగా ఏపీ జేఏసీఅమరావతి మహిళా విభాగాన్ని మరింత బలోపేతం చేస్తామని ఏపి జేఏసి అమరావతిస్టేట్ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం విజయవాడరెవెన్యూ భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర మహిళా



విభాగం సదస్సులో బొప్పరాజుముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మహిళా విభాగం ఏర్పాటై మూడేళ్లుపూర్తయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖలు, ఉద్యోగ సంఘాలకుచెందిన మహిళా నాయకులతో 20262029 కాలానికి రాష్ట్ర ఉద్యోగ సంఘాలచరిత్రలో మొట్టమొదటి సారిగా రాష్ట్ర ఏపీ జేఏసీ అమరావతి పురుషుల (మెన్‌విభాగం) కమిటీ తో సమానంగా 21 మందితో నూతన రాష్ట్ర కమిటీని ఎంపికచేసినియమించామని తెలిపారు. మహిళా ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసంసంఘటితంగా ముందుకు రావాలని, వారి హక్కుల సాధనకు ఏపీ జేఏసీ అమరావతి అండగానిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. చైర్‌పర్సన్ గా పొన్నూరు విజయలక్ష్మి (రెవెన్యూ శాఖ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్), సెక్రటరీ జనరల్‌గా పి.రజని ( ప్రజారవాణాశాఖ ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్) నాయకత్వంలో నూతనకార్యవర్గాన్ని ఈ సందర్భంగా ఎన్నుకున్నారు.నూతన చైర్‌పర్సన్ పొన్నూరు విజయలక్ష్మి, సెక్రటరీ జనరల్ పి. రజనిమాట్లాడుతూ, మహిళా ఉద్యోగులకు ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆరు నెలలచైల్డ్ కేర్ లీవ్‌ను ఉద్యోగ విరమణ లోపు వినియోగించుకునే అవకాశం కల్పించేలాఉత్తర్వులు సాధించడంలో మహిళా విభాగం కృషి చేసిందని తెలిపారు. కేంద్రప్రభుత్వ మహిళా ఉద్యోగులతో సమానంగా రాష్ట్ర ప్రభుత్వ మహిళాఉద్యోగులకు కూడా రెండేళ్ల చైల్డ్ కేర్ లీవ్ మంజూరు చేయాలనిప్రభుత్వాన్ని కోరుతూ, దీనిని సాధించుకొనేందుకు కృషిచేస్తామని వారు తెలిపారు.ఉద్యోగ బాధ్యతలతో పాటు పిల్లల సంరక్షణ, కుటుంబ బాధ్యతలను సమతుల్యంచేసుకునేందుకు అనుకూల విధానాలు అవసరమని పేర్కొన్నారు.మహిళా ఉద్యోగుల సామర్థం, సంఖ్యకు తగిన గుర్తింపు కల్పిస్తూ రాష్ట్ర,జిల్లా, డివిజన్ స్థాయిల్లో పురుషులతో సమాన ప్రాతినిధ్యంతో మహిళాకమిటీలను ఏర్పాటు చేయాలని, కేంద్ర ప్రభుత్వ మహిళా ఉద్యోగులతో సమానంగారాష్ట్ర ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు కూడా రెండేళ్ల పిల్లల సంరక్షణసెలవులు మంజూరు చేయాలని, మహిళా ఉద్యోగుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలోఅన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళల కోసం ప్రత్యేక టాయిలెట్‌సౌకర్యాలు కల్పించాలని, రాష్ట్ర సచివాలయంలో ఉన్న తరహాలో అన్ని జిల్లాకేంద్ర ప్రభుత్వ కార్యాలయాల సముదాయాల్లో శిశు సంరక్షణ కేంద్రాలు(చైల్డ్ క్రెచెస్) ఏర్పాటు చేయాలని ఈ మహిళా సదస్సులో నాలుగు కీలకతీర్మానాలు చేశారు.

# జీఎంసీ ఎన్నికల నేపథ్యంలో నగరంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

**గుంటూరు ఈస్ట్‌క్రైమ్,అక్టోబరు 25,ప్రభాతవార్త :** గుంటూరు జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందాల్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ (జీఎంసీ) ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా ఆదివారం సాయంత్రం 5 గంటలకు 6.30 గంటలకు వరకు పశ్చిమ డీఎస్పీ శ్రీ బెల్లం శ్రీనివాసరావు పర్యవేక్షణలో నగరంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ పోలీస్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చి శ్రీనివాసరావుపేట మెయిన్ రోడ్డు, శ్రీనివాసరావు పేట 60 అడుగుల రోడ్డు ప్రాంతాల మీదుగా కొనసాగింది. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసుల బలగాలు ఆయా ప్రాంతాల్లో కవాతు నిర్వహించి ప్రజలకు భద్రతపై భరోసా కల్పించాయి.

ఈ కార్యక్రమంలో పశ్చిమ డీఎస్పీ శ్రీ బెల్లం శ్రీనివాసరావు, నగరంపాలెం సిఐ రాజేష్,పట్టాభిపురం సీఐ గంగ వెంకటేశ్వర్లు, అరండల్‌పేట సీఐ ఆరోగ్యరాజు, పాటు సుమారు 150 మంది పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**ఎన్నికల భద్రతపై పోలీసుల ప్రత్యేక దృష్టి**

ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ, జీఎంసీ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా పోలీస్ శాఖ అన్ని ముందస్తు భద్రతా చర్యలు చేపడుతోందని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని భరోసా కల్పించారు.

అన్ని రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు, కార్యకర్తలు ఎన్నికల కమిషన్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ఎన్నికల ప్రచారం సందర్భంగా సంయమనం పాటిస్తూ శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని సూచించారు. ఓటర్లను బెదిరించడం, ప్రలోభాలకు గురిచేయడం, ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగించడం వంటి చట్టవిరుద్ధ చర్యలకు ఎవరూ పాల్పడకూడదని స్పష్టం చేశారు.

ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై పోలీస్ శాఖ నిఘా కొనసాగుతుందని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి**

ప్రజలు ఎన్నికల ప్రక్రియకు సహకరించాలని, ఎలాంటి పుకార్లను నమ్మకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఎన్నికలకు సంబంధించి ఏవైనా సమస్యలు, బెదిరింపులు లేదా అవాంఛనీయ ఘటనలు ఎదురైతే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. జీఎంసీ ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా పోలీస్ శాఖ నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ అవసరమైన అన్ని చర్యలు చేపడుతుందని తెలిపారు.

# ఇద్దరు చిన్నారులు దుర్మరణం

### -సవతితల్లి, తండ్రిపై గ్రామస్తుల దాడి

**పొన్నూరు, అక్టోబర్ 25,ప్రభాతవార్త:** మండల పరిధిలోని బ్రాహ్మణకోడూరు గ్రామంలో ఇద్దురు చిన్నారులు సాత్విక్, నిత్యలు అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. మృతి చెందిన ఇద్దరు చిన్నారులు, చిన్నారుల తండ్రి, సవతి తల్లి గుంటూరులోని కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉంటున్నారు. చిన్నారుల తండ్రి మెకానిక్‌గా పనిచేస్తున్నట్లు తెలుస్తుంది. శనివారం గుంటూరులోని కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చిన్నారులు ఇరువురు మృతి చెందారు. ఇద్దరు చిన్నారులకు పోస్టు మార్టం నిర్వహించాక ఆదివారం రాత్రి మండల పరిధిలోని బ్రాహ్మణకోడూరు గ్రామానికి తీసుకొచ్చారు.



# శాసనమండలి ఎన్నిక కొరకు అర్హులైన ఉపాధ్యాయులు ఓటర్ల జాబితా తయారీ కొరకు తమ పేర్లు నమోదు చేసుకోవాలి

**వత్సవాయి, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** కృష్ణా-గుంటూరు ఉపాధ్యాయ శాసన మండలి నియోజకవర్గం - ఓటర్ల జాబితా తయారీ కొరకు అర్హులైన ఉపాధ్యాయులు ఓటరుగా నమోదు చేసుకోవాలనికృష్ణా-గుంటూరు ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి ఓటర్ల జాబితా తయారీ కార్యక్రమం జరుగుతున్నందున, అర్హులైన ఉపాధ్యాయులు తమ పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని ఎంఈఓ నాగరాజు తెలిపారు.01.11.2026 ను అర్హత తేదీగా పరిగణిస్తూ, సంబంధిత నిబంధనల ప్రకారం గత ఆరు సంవత్సరాలలో కనీసం మూడు సంవత్సరాలు పూర్తికాల ఉపాధ్యాయునిగా పనిచేసిన అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఫారం-19 ద్వారా దరఖాస్తు చేసుకోవాలి అని అన్నారు.గతంలో ఓటర్ల జాబితాలో పేర్లు నమోదై ఉన్న ఉపాధ్యాయులు సైతం నిబంధనల ప్రకారం కొత్తగా దరఖాస్తు సమర్పించాలనీ దరఖాస్తుతో పాటు సంబంధిత సర్వీస్ సర్టిఫికేట్‌ను జతచేసి, నిర్ణీత గడువులోపు సంబంధిత అధికారులకు అందజేయాలి అని పేర్కొన్నారు. మండల పరిధిలోని ప్రభుత్వ, గుర్తింపు పొందిన విద్యాసంస్థల్లో పనిచేస్తున్న అర్హులైన ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఓటరు నమోదుకు సంబంధించిన ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని ఆయన తెలిపారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పంద

**వత్సవాయి, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** బొగ్గవరపు వెంకటేశ్వర్లు విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం నకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఈ విజ్ఞాన కేంద్ర అధ్యక్షులు సిహెచ్.హనుమంతరావు, కమిటీ సభ్యులు మండేపూడి చంద్రశేఖర్ లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.



ప్రజలు కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఈ శిబిరంలో మొత్తం 166 మంది పాల్గొని తమ కంటి పరీక్షలు చేయించుకున్నారు. ప్రముఖ నేత్ర వైద్యుల బృందం ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు అందించింది.పరీక్షల అనంతరం 111మందికి కంటిశుక్లం (క్యాటరాక్ట్) శస్త్రచికిత్స అవసరమని వైద్యులు గుర్తించారు. వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ శిబిరాన్ని విజయవంతం చేసిన వైద్య బృందానికి, మరియు పాల్గొన్న ప్రజలకు నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు కె.వెంకటేశ్వర్లు, సి.హెచ్.జనార్ధన్, బి.రాము,శంకర కంటి ఆసుపత్రి డాక్టర్ తానీషా మెహతా,హాస్పిటల్ నిర్వాహకులు ఏ.రవికాంత్ కె.వెంకటేశ్వర్లు,బి.భిక్షం వి.రమ తదితరులు పాల్గొన్నారు

# సుస్వరాల సంగమం ఉదయలక్ష్మి వీణావాదనం

**విజయవాడ, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** శ్రీ సుబ్రహ్మణ్య మహతి సంగీత సమితి నెలవారీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం సాయంత్రం సమితి కార్యాలయ ప్రాంగణంలో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 33 ఏళ్ళు వీణ అధ్యాపకురాలిగా బాధ్యతలు నిర్వహించిన ప్రసిద్ధ వైణిక




విద్వాంసురాలు కె ఉదయలక్ష్మి వీణా వాదనం సంగీత శ్రోతలను స్వర నాద జగత్తులో విహరింప చేసింది. ఆమె తన వీణా వాద్యం సావేరి రాగ వర్ణంతో ప్రారంభించి వరుసగా షణ్ముఖ ప్రియ రాగంలో సిద్ధి వినాయకం, సౌరాష్ట్ర రాగంలో నవగ్రహ కీర్తన సూర్య మూర్తే, కమలా మనోహరి రాగంలో కంజదళాయదాక్షి, కుంతల వరాళి రాగంలో శర శర సమరైక, సింధు భైరవి రాగంలో స్వాతి తిరునాళ్ కీర్తన తదితర కీర్తనలు వీణపై అద్భుతంగా పలికించారు. ఆమె తనయుడు కె సద్గురు చరణ్ మృదంగ సహకారందిచగా, సరస్వతుల హనుమంతరావు ఘటం సహకరించారు. నిర్వహణ సంస్థ కార్యదర్శి సివి రావు, పర్యవేక్షణ ఉపాధ్యక్షురాలు చిట్టా రామలక్ష్మి చేశారు. కళాకారులను మోదుమూడి సుధాకర్ కళాకారులను అభినందిస్తూ ప్రసంగించి సత్కరించారు.

## ఇద్దరు చిన్నారులు దుర్మరణం

### -సవతితల్లి, తండ్రిపై గ్రామస్తుల దాడి

**5వపేజీ తరువాయి**

చిన్నారుల మృత దేహాలు గ్రామంలోని రావడంతోనే గ్రామంలో ఉద్రిక్త పరిస్థితి చోటు చేసుకొంది. పిల్లల మృతికి సవతి తల్లి కారణమంటూ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆందోళన చేశారు. ఈ విషయం తెలుసుకున్న రూరల్ ఎస్సై వాగాల శ్రీహరి సంఘటనా స్థలానికి వెళ్ళారు. చిన్నారుల మృత దేహాలను చూసేందుకు గ్రామం మొత్తం రావడంతో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. అదే గ్రామానికి చెందిన సవతి తల్లి మేరీని గ్రామస్తులు అడ్డుకున్నారు. ఒక్కసారిగా సవతి తల్లిపై గ్రామస్తులు దాడిచేసేందుకు ప్రయత్నించడంతో పోలీసులు ఆమెను రక్షించేందుకు జీపులోకి ఎక్కించారు. మహిళపై దాడిచేసేందుకు ప్రయత్నించే క్రమంలో పోలీసు జీపు అద్దం పగిలినట్లు తెలిసింది. పరిస్థితి విషమిస్తుందనే సమాచారంతో రూరల్ సిఐ కృష్ణయ్య సంఘటనా స్థలానికి వచ్చి పరిస్థితిని చక్కదిద్దారు. సిఐ ఇరు వర్గాలతో మాట్లాడి, న్యాయాన్యాలను పరిశీలించి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఆందోళన విరమించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అనంతరం చిన్నారుల మృత దేహాలకు అంత్యక్రియలు జరిపారు.



## వెల్లటూరి ఆర్ట్ అకాడమీలో నారీ విజయం పెయింటింగ్ ఆవిష్కరణ

**గుంటూరు కార్పొరేషన్, అక్టోబర్ 25 ( ప్రభాత వార్త ) :** గుంటూరు లోని వెల్లటూరి ఆర్ట్ అకాడమీకీ చెందిన విద్యార్థిని డాక్టర్ కల్లూరి రోహిత మహిళలపై జరుగుతున్న నిర్బంధ, వేధింపులు , వాటిని ఎదుర్కొంటూ నేడు సమాజంలో సాధించిన విజయాలను తెలియ జెప్తూ చిత్రీకరించిన ప్రత్యేక పెయింటింగ్ ను ఆదివారం సాయంత్రం అకాడమీలో ఆవిష్కరించారు. సమాజంలో నేడు మహిళలు సాధించిన విజయాలను తెలియజేస్తూ రోహిత ఎంతో ఉన్నత భావంతో ఈ చిత్రాన్ని చిత్రీకరించారు. ఈ సందర్భంగా విద్యార్థిని డాక్టర్ కల్లూరి రోహితను అకాడమీ డైరెక్టర్ వెల్లటూరి కృష్ణ ప్రసాద్, ప్రిన్సిపల్ హేమలత, అమరావతి సాహితి మిత్రులు వ్యవస్థాపకులు డాక్టర్ రావి రంగారావు , 64 కళలు. కామ్ మ్యాగజైన్ ఎడిటర్ ఎల్లపు కళాసాగర్, ప్రముఖ న్యూరో డాక్టర్ ఎన్ శరత్చంద్ర కుమార్, డాక్టర్ మహతి, కొండా బత్తిని సాంబశివరావు, డాక్టర్ రోహిత తల్లిదండ్రులు కల్లూరి శ్రీనివాసరావు, కల్లూరి రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొని అభినందించారు.



## ఎన్నికలు ముగిసే వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు : పల్నాడు జిల్లాకలెక్టర్

**నరసరావుపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నిలు ముగిసే వరకు పల్నాడు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలను రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు నిర్వహించబడవని కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే క్షేత్రస్థాయిలో నిర్వహించే పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని కూడా రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలపై అర్జీలు సమర్పించేందుకు కలెక్టరేట్‌కు రావద్దని కలెక్టర్ సూచించారు. స్థానిక సంస్థల ఎన్నిలు ముగిసే వరకు ఈ కార్యక్రమాలు నిలిపివేసిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని కలెక్టర్ కృత్తికా శుక్లా కోరారు.

## బాలోత్సవానికి బాసటగా డాక్టర్ ముత్తవరపు సురేష్ బాబు రూ.4.5 లక్షల విరాళం

### నవంబర్ 28, 29 తేదీల్లో నరసరావుపేటలో పల్నాడు జిల్లా బాలోత్సవం

### 15 వేల మంది విద్యార్థులు, ఉపాధ్యాయులతో కళా సంబరం!

**చిలకలూరిపేట,అక్టోబరు 25,ప్రభాతవార్త :** విద్యార్థుల్లో కళా చైతన్యాన్ని పెంపొందించి, వారిలో దాగి ఉన్న సృజనాత్మక ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో నిర్వహించనున్న పల్నాడు జిల్లా బాలోత్సవానికి వేదిక అధ్యక్షులు, జిల్లా ఉత్సవ కమిటీ అధ్యక్షులు డాక్టర్ ముత్తవరపు సురేష్ బాబు రూ.4.5 లక్షల విరాళాన్ని అందజేశారు. ఆదివారం ఎస్ఎస్ఎన్ కళాశాలలో జరిగిన నాలుగో పిల్లల పండుగ, రెండో ఉపాధ్యాయుల రాష్ట్రస్థాయి సాంస్కృతిక ఉత్సవాల నిర్వహణ కమిటీ సమావేశంలో ఆయన ఈ విరాళాన్ని అందించారు.





**15 వేల మంది విద్యార్థులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యం**

నవంబర్ 28, 29 తేదీల్లో నరసరావుపేటలో నిర్వహించనున్న పల్నాడు జిల్లా బాలోత్సవంలో జిల్లా వ్యాప్తంగా సుమారు 15 వేల మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొననున్నారు. ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఒకే వేదికపై తమ ప్రతిభను ప్రదర్శించడంతో పాటు, ఇతరుల నైపుణ్యాలను తెలుసుకుని కొత్త విషయాలను నేర్చుకునే అవకాశం లభించనుంది.

**తరగతి గది దాటి.. ప్రతిభకు పట్టం!**

విద్య కేవలం పాఠ్యపుస్తకాలు చదవడం, పరీక్షలు రాయడం, మార్కులు సాధించడం మాత్రమే కాదని, విద్యార్థుల్లో సృజనాత్మకత, కళా నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం కూడా విద్యలో అంతర్భాగమని ఉత్సవ ఆద్యులు కట్టా కోటేశ్వరరావు పేర్కొన్నారు. పాటలు, నృత్యాలు, నాటకాలు, సాహిత్యం, కోలాటం తదితర కళారూపాల ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను స్వేచ్ఛగా వ్యక్తీకరించేందుకు బాలోత్సవం గొప్ప వేదికగా నిలవనుంది. కళలు, సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో మనోధైర్యం, బృందస్ఫూర్తి, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని నిర్వాహకులు తెలిపారు. ఆదివారం జరిగిన ఈ సమావేశంలో కమిటీ కార్యదర్శి దావులూరి శ్రావ్య, ఎస్ఎస్ఎన్ కళాశాల అధ్యక్షులు కపలవాయి విజయ్ కుమార్, ఉపాధ్యాయ మిత్రులు పాల్గొన్నారు.

## కొనకనమిట్లలో బస్‌షెల్టర్ లేక ప్రయాణీకుల ఇక్కట్లు

**కొనకనమిట్ల, అక్టోబర్25,ప్రభాతవార్త :** మండల కేంద్రం కొనకనమిట్ల బస్టాండ్ కూడలిలో బస్సులు కోసం వేసి ఉండే ప్రయాణికులు బస్సు షెల్టర్ లేక ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ వేసి ఉండాల్సింది పరిస్థితితో తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వివిధ ప్రభుత్వ కార్యాలయ పనులపై, దూరప్రాంతాలకు వెళ్లేవారు ఇక్కడ బస్సుల కోసం వేసి ఉండేందుకు బస్సు షెల్టర్ లేకపోవడంతో పాటు, మూత్ర విసర్జన చేసేందుకు మూత్రశాల లేపడంతో నానా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మహిళ ప్రయాణికుల అవస్థలు వర్ణాతీతం. నిత్యం వందల సంఖ్యలో ఇక్కడి నుంచి ఒంగోలు, మార్కాపురం, శ్రీశైలం, హైదరాబాద్, విజయవాడ , నెల్లూరు ఆపై ప్రాంతాలకు ప్రయాణిస్తున్నారు. ప్రయాణికులు వేచి ఉండేందుకు బస్సు షెల్టర్ లేకపోవడంతో బడ్డీ కొట్టుల పంచన వేసి ఉండాల్సిన పరిస్థితి దాపురించిందని అంటున్నారు. ముఖ్యంగా మహిళ ప్రయాణికులకు మూత్రశాల లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులూ ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అదికారులు స్పందించి బషెల్టర్, మూత్ర శాలను ఏర్పాటు చేయాలనీ అభ్యర్థిస్తున్నారు.

## తెలుగుదేశం పార్టీలో చేరిన వైకాపా మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి షేక్ కరీమున్

**చిలకలూరిపేట,అక్టోబరు 25,ప్రభాతవార్త :** చిలకలూరిపేట నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి షేక్ కరీమున్ ఆదివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. శాసనసభ్యులు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు సమక్షంలో ఆమె పచ్చ కండువా కప్పుకుని పార్టీలో చేరారు. ప్రత్తిపాటి పుల్లారావు ఆమెకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా షేక్ కరీమున్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి, పట్టణ సమగ్ర అభివృద్ధి కోసమే తాను టీడీపీలో చేరుతున్నట్లు స్పష్టం చేశారు. పేట అభివృద్ధి పుల్లారావుతోనే సాధ్యమని, ఆయన నాయకత్వంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో పురోగమిస్తోందని ప్రశంసించారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధిని కాంక్షించే నాయకత్వానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని, రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు.



## విద్యుత్ మౌలిక వసతుల పనులను పరిశీలించిన ఏపీసీపీడీసీఎల్ డైరెక్టర్ టీవీఎస్ఎన్ మూర్తి

- నిర్దేశిత గడువులోగా సబ్‌స్టేషన్ల నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశం
- కన్నావారితోటలో ఆర్ఎంయూ, స్కాడా వ్యవస్థ పనితీరుపై సమీక్ష
- వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ అందించాలని సూచన

**గుంటూరు, అక్టోబర్ 25, (ప్రభాతవార్త):** గుంటూరు నగరంలోని సంపత్ నగర్, బాలాజీ నగర్ ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న సెమీ ఇండోర్ సబ్‌స్టేషన్ల పనుల పురోగతిని, కన్నావారితోటలోని ఆర్ఎంయూ వ్యవస్థకు అనుసంధానమైన స్కాడా వ్యవస్థను ఏపీసీపీడీసీఎల్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ హెచ్‌ఆర్‌డీ) టీవీఎస్ఎన్ మూర్తి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సబ్‌స్టేషన్ల నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, పనులను నిర్దేశిత ప్రణాళిక ప్రకారం పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని ఆదేశించారు. అలాగే, కన్నావారితోటలోని ఆర్ఎంయూ (రింగ్ మెయిన్ యూనిట్)కు సంబంధించిన స్కాడా వ్యవస్థ పనితీరును ఆయన స్వయంగా పరిశీలించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి విద్యుత్ సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తూ, వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధి పనులను ఉన్నత నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ పర్యటనలో గుంటూరు సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ చల్లా రమేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (టెక్నికల్) నాగేశ్వరరావు, కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్ ఉదయ్ కుమార్ తదితర విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.



## మద్యం వాహనాలు,దుకాణాల పై పోలీసుల తనిఖీలు

### ఎన్నికల నేపథ్యంలో అక్రమ మద్యం విక్రయాలు, రవాణాపై నిఘా

**గుంటూరు క్రైమ్, అక్టోబర్ 25,ప్రభాతార్త :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నగరంలో అక్రమ మద్యం విక్రయాలు, రవాణాను అరికట్టేందుకు పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. ఆదివారం గుంటూరు టూ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు మద్యం దుకాణాలను పోలీసులు తనిఖీ చేశారు. సీఐ ఆదేశాల మేరకు అధికారులు ఆయా దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణీత సమయాల్లోనే మద్యం విక్రయాలు జరుగుతున్నాయా లేదా అని పరిశీలించారు.



అదేవిధంగా గుంటూరు టూ సీఐ రవికుమార్ ఆదేశాల మేరకు పలు వాహనాలను తనిఖీ చేసి, వాటి ద్వారా అక్రమంగా మద్యం తరలిస్తున్నారా అనే కోణంలో పరిశీలించారు. ఎన్నికల సమయంలో మద్యం పంపిణీ, అక్రమ రవాణా ద్వారా ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నాలను అడ్డుకోవడమే లక్ష్యంగా పోలీసులు చర్యలు చేపట్టారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు తనిఖీలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు మూర్తి, తిరుమలేశ్వరావు, షరీఫ్ పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

### పోలీసుల అదుపులో నలుగురు వ్యక్తులు

**గుంటూరు ఈస్ట్‌క్రైమ్,అక్టోబరు 25,ప్రభాతవార్త :** పాత గుంటూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏఎం కాలేజీ వెనుక నాయి బ్రాహ్మణ కాలనీ సమీపంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి నిర్వహించారు. ఎస్బీ డీఎస్పీకి సమాచారం అందించి, టాస్క్ ఫోర్స్ సీఐ 2 పర్యవేక్షణలో పాత గుంటూరు పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి ఆదివారం సాయంత్రం 4:40 గంటలకు ఈ దాడి చేపట్టారు. ఈ దాడిలో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, నాలుగు సెల్‌ఫోన్లు, రూ.10,500 నగదును స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం నిందితులను, స్వాధీనం చేసుకున్న సొత్తును పాత గుంటూరు పోలీస్ స్టేషన్ సిబ్బందికి అప్పగించారు.



## సమస్యాత్మక గ్రామాలలో పోలీస్ కవాతు

**కొనకనమిట్ల, అక్టోబర్25, ప్రభాతవార్త :** జరగనున్న ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో భాగంగా కొనకనమిట్ల మండలంలోని సమస్యాత్మక గ్రామాలలో పోలీస్ బలగాలతో ఆదివారం కవాతు నిర్వహించారు. ఎన్నికల్లో అల్లర్లకు, ఘర్షణలకు పాల్పడిన కఠిన చర్యలు ఉంటాయని, అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్సై బి.శ్రీకాంత్ సూచించారు. సమస్యాత్మక గ్రామమైన వాగుమడుగులో నిర్వహించిన పోలీసు కవాతు సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్నికల నిమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలని, అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**జరుగుమల్లి, అక్టోబర్25, ప్రభాతవార్త :** జరుగుమల్లి మండలంలోని పైడిపాడు గ్రామంలో ఆర్‌డీఎస్ఎస్(ఆర్‌డీఎస్ఎస్) పథకం కింద విద్యుత్ పనులు చేపట్టనున్నందున, తేదీ 26.10.2026, సోమవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పైడిపాడు గ్రామం, అక్కచెరువుపాలెం గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. అయితే, ఆయా గ్రామాల వినియోగదారుల సౌకర్యార్థం ఉదయం 6గంటల నుండి 9 గంటల వరకు 3ఫేజ్ విద్యుత్ సరఫరా అందించబడును. కావున, ఆయా గ్రామాల విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖ అధికారులకు సహకరించవలసిందిగా కోరడమైనది. విద్యుత్ పనులు నిర్ణీత సమయం కంటే ముందుగా పూర్తయితే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించబడును. మండలవిద్యుత్ శాఖ అధికారి ఒక ప్రకటన ద్వారా తెలియపరిచారు.

## క్రిష్ణంశెట్టిపల్లిలో వర్షాల కోసం ప్రత్యేక నమాజ్ ప్రార్థనలు

**గిద్దలూరు టౌన్, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** మార్కాపురం జిల్లా గిద్దలూరు మండలం క్రిష్ణంశెట్టిపల్లి గ్రామంలో వర్షాల కోసం ముస్లీం సోదరులు ప్రత్యేక నమాజ్‌ప్రార్థనలు చేపట్టారు. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో.. సంవృద్ధిగా వర్షాలు కురవాలని, ప్రజలకు, రైతాంగానికి మేలు జరగాలని.. భగవంతుడు కరుణించి వర్షాలు కురిపించాలని వారు భక్తిశ్రద్ధలతో నమాజ్ ప్రార్థనలు చేపట్టారు.

## ఏఎన్‌యు ఆర్ట్స్ కళాశాల నూతన ప్రిన్సిపాల్ పై సందిగ్ధం..!

### - హైకోర్టు ఆదేశాలతో సీనియారిటీ లిస్ట్‌కు బ్రేక్ పడేనా..?

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, అక్టోబరు25, ప్రభాతవార్త:** ఏఎన్‌యు ఆర్ట్స్ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌పై సందిగ్ధత కొనసాగుతోంది. ప్రస్తుతం ప్రిన్సిపాల్‌గా ఉన్న ఆచార్య ఎం.సురేష్‌కుమార్ పదవీకాలం ఈనెల 31తో ముగియనుంది. ఆయన తరువాత వైస్ ప్రిన్సిపాల్‌గా ఉన్న ఆచార్య ఎల్.ఉదయకుమార్‌కు ప్రిన్సిపాల్ హోదా రావాలి. ఇక్కడే వర్సిటీ అధికారులు ఒక కొత్త అంశాన్ని తెరమీదికి తెచ్చారు. అధ్యాపకుల సీనియారిటీ రూపొందించేందుకు వర్సిటీ నియమించిన కమిటీ అధ్యాపకుల సీనియారిటీపై మే నెల 22న నివేదిక ఇచ్చింది. ఆ నివేదికను అమలుచేయాలని జూలై 18న ఇన్‌చార్జ్ వీసి ఆదేశాలు జారీచేయగా వాటిని అదేనెల 28న ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఉత్తర్వులతో టీచింగ్ ఎస్టాబ్లిష్‌మెంట్ సెక్షన్ సీనియారిటీ లిస్ట్ బహిర్గతం చేసింది. ఈ సీనియారిటీ లిస్ట్ అప్పట్లో వర్సిటీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అధ్యాపకుల హోదాలు సైతం మారిపోయాయి. ఈక్రమంలోనే తానే సీనియారిటీలో ముందువరుసలో ఉన్నానంటూ ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ప్రిన్సిపాల్‌గా పదవితీసుకున్నారు. అయితే ఆయన మాత్రం ఆ పదవిని బహిర్గతం చేసేందుకు సాహసం చేయలేకపోయారు. అలాగే ఆ సీనియారిటీ లిస్ట్ ద్వారా అధ్యాపకుల్లో చీలిక మొదలై రెండు మూడు వర్గాలుగా మారి అప్పటివరకు మిత్రులుగా ఉన్న వారుసైతం శత్రువులుగా మారారు. సీనియారిటీ లిస్ట్‌పై ఒకరిద్దరు న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో కొందరు విశ్రాంత ప్రొఫెసర్‌లు మధ్యవర్తులుగా వ్యవహరించి నామినేటెడ్ పదవులను ఆశజూపారని వర్సిటీలో చర్చజరిగింది. సీనియారిటీ లిస్ట్‌పై అప్పటివరకు గుర్రుమన్న బాదితులు నెమ్మదించారు. ఏదైనా పాలనాపదవి వస్తుందని భావించారు. వారి ఆశలు అడియాశలు అయ్యాయి. 3నెలలు గడిచిన వారికి పాలనాపదవి దక్కలేదు.



**ఆర్ట్స్ కళాశాల విషయంలో స్టే**

ఇదిలా ఉంటే ఆర్ట్స్ కాలేజ్ వ్యవహారంలో సీనియారిటీ లిస్ట్ తారుమారు అయ్యిందని తనకు తీవ్ర అన్యాయం జరిగిందని వైస్ ప్రిన్సిపాల్ ఉదయకుమార్ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. తాను 2003లో ఉద్యోగంలో చేరానని తనకంటే వెనుక ఉద్యోగంలో చేరినవారు సీనియారిటీలో ముందుకు వెళ్లడం ఎలాసాధ్యం అని పిర్యాదుచేశారు. ఆయన సమర్పించిన ఆర్డర్‌కాపీలను పరిశీలించిన న్యాయస్థానం ఉదయకుమార్ సీనియారిటీ హోదా విషయంలో తదుపరి ఆదేశాలు వచ్చేవరకు వర్సిటీ ముందుకెళ్ళొద్దని స్టే ఇచ్చింది. విచారణ ఈనెల 30లోగా జరిగే అవకాశం ఉంది. ఇదే ఉత్తర్వులు అమలుజరిగితే సైన్స్ కళాశాల విషయంలో కూడా మార్పులు జరిగే అవకాశాలు లేకపోలేదు.

## ఏపీ ఎస్ఆర్ఎమ్ ఆధ్వర్యంలో ఏఐ సదస్సు

### మేనేజ్మెంట్ రంగంలో ఏఐ వినియోగం పరిశోధనలో నూతన అవకాశాలపై నిపుణుల చర్చలు

**మంగళగిరి, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** ఏపీ ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీలోని పారి స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో ఆదివారం కృత్రిమ మేధస్సు పై ప్రత్యేక సదస్సు జరిగింది. ఏఐ రంగంలో నిపుణులుగా పేరున్న ప్రముఖులు హాజరై మేనేజ్మెంట్ రంగంలో కృత్రిమ మేధస్సు వినియోగం, పరిశోధనలో నూతన అవకాశాలపై చర్చించారు. ఏఐ యుగంలో మేనేజ్ మెంట్ పరిజ్ఞాన అభివృద్ధి, పరిశోధనలో కొత్త దిశలు - భవిష్యత్ అవకాశాలు" అనే అంశంపై సదస్సు నిర్వహించారు. కృత్రిమ మేధస్సుతో మేనేజ్‌మెంట్‌ను పునఃసమీక్షించడం" అనే ఇతివృత్తంతో జరిగిన ఈ సదస్సులో కృత్రిమ మేధస్సు, ఆర్థిక నమూనాలు, ప్రపంచ సంస్థాగత మార్పుల మధ్య పరిణామం చెందుతున్న సంబంధాలపై నిపుణులు కీలకమైన అభిప్రాయాలను పంచుకున్నారు.

ఎస్ఆర్ఎం గ్రూప్ సలహాదారు ప్రొఫెసర్ సౌమిత్ర దత్తా తన కీలకోపన్యాసంలో ఇంజినీరింగ్ రంగంలో పురోగతికి, ఆధునిక డిజిటల్ వ్యవస్థలకు మధ్య ఉన్న సంబంధాన్ని వివరించారు. కృత్రిమ మేధస్సు వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో విశ్వవిద్యాలయాలు క్రమంగా జరిగే మార్పులకే పరిమితం కాకుండా నిరంతర అభ్యాసం, ప్రయోగాలు, ఆవిష్కరణలకు ప్రాధాన్యమివ్వాలని ఆయన పేర్కొన్నారు. కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలు కొన్ని సంపన్న దేశాలకే పరిమితమవుతున్నాయని ప్రస్తావిస్తూ, ప్రపంచవ్యాప్త ఆవిష్కరణల్లో భాగస్వాములు కావాలంటే భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు సాంకేతిక సామర్థ్యాలను, పరిశోధనా నెట్‌వర్క్‌లను మరింత బలోపేతం చేసుకోవాలని సూచించారు.

పారి స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ అషయ్ కదమ్ మాట్లాడుతూ, వ్యాపార విద్యా పాఠ్యప్రణాళికలో ఏఐని అంతర్భాగంగా మారుస్తున్నట్లు వివరించారు. విభాగాల రోజువారీ కార్యకలాపాల్లో కృత్రిమ మేధస్సును అనుసంధానించడంతోపాటు, బోధన మరియు పరిశోధనలో ఏఐ సాధనాలను సమర్థవంతంగా ఉపయోగించుకునేలా అధ్యాపకులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ చర్యలు మారుతున్న మార్కెట్ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయడమే కాకుండా, పారి స్కూల్ ఆఫ్ బిజినెస్‌ను సంపూర్ణంగా ఏఐ ఆధారిత విద్యాసంస్థగా తీర్చిదిద్దే లక్ష్యానికి దోహదపడతాయని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం విస్తృత లక్ష్యాలను ప్రస్తావిస్తూ, ఎస్ఆర్ఎం యూనివర్సిటీఏపీ పరిశోధన విభాగం డీన్ ప్రొఫెసర్ రంజిత్ థాపా మాట్లాడుతూ, ప్రపంచ పరిశోధనా రంగంలో ఉన్నత స్థానాన్ని సాధించాలంటే మేధోసాంకేతికత ఆధారిత వాతావరణాలకు అనుగుణంగా మారడం అవసరమని పేర్కొన్నారు.




ఈ సదస్సులో విద్యావేత్తలు, విద్యా సంస్థల నాయకులు, పరిశోధకులు పాల్గొని, వేగంగా మారుతున్న సాంకేతిక పరిజ్ఞానం ఉన్నత విద్య, ఆర్థిక వ్యవస్థలు, మానవ వనరులపై చూపుతున్న ప్రభావాలను, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో వాటి పరిణామాలను చర్చించారు.

## బెల్టు షాపుపై ఎక్సైజ్ అధికారుల దాడి

### మొగిలిచర్లలో 13క్వార్టర్ మద్యం బాటిళ్లు స్వాధీనం

**లింగసముద్రం, అక్టోబర్25, ప్రభాతవార్త :** లింగసముద్రం మండలంలోని మొగిలిచర్ల గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఆదివారం ఎక్సైజ్ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ విషయాన్ని కందుకూరు ఎక్సైజ్ సీఐ డి.మోలాలి వెల్లడించారు. ఈ దాడుల్లో ఒకరి వద్ద నుంచి 7, మరొకరి వద్ద నుంచి 6 క్వార్టర్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మొత్తం 13మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని, నిందితులపై చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో అక్రమంగా మద్యం విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎస్సై కె.తేజేశ్వర్‌తో పాటు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదరణ కూడికతో కుటుంబ సభ్యులకు ఓదార్పు

**గుంటూరు విద్య అక్టోబర్ 25 ప్రభాతవార్త :** క్రైస్తవ కుటుంబాలలో ఎవరైనా ఒక వ్యక్తి మరణించినప్పుడు ఆ వ్యక్తి జ్ఞాపకార్థం నిర్వహించే ఆదరణ కూడిక ఆ కుటుంబ సభ్యులకే కాకుండా బంధువులకు ఎంతగానో ఓదార్పును ఇస్తుందని గుంటూరు ఏటి అగ్రహారం నాలుగవ లైనులోని సెయింట్ జాన్స్ లూథరన్ దేవాలయ ప్రధాన సంఘ కాపరి రైట్ రెవరెండ్ ఢీకొల్లు చక్రధర్ రావు అన్నారు. బిళ్ళా శామ్యూల్ సతీమణి విజయ రత్న మణిమ్మ జ్ఞాపకార్థం ఆదివారం చర్చిలో నిర్వహించిన ఆదరణ కూడిక కార్యక్రమంలో సంఘ కాపరి చక్రధర్ రావు మాట్లాడారు. దేవుని యందు మృతినొందిన వారు ధన్యులని వారు దేవుని నీ చూచెదరని పరిశుద్ధ గ్రంథంలోని పలు వాక్యాల అనుసారముగా ఆయన వాక్యోపదేశాన్ని అందించారు. బిళ్ళా శామ్యూల్ కుటుంబం ఎంతగానో దీవించబడినదని ఒక కుమార్తె ఇద్దరు కుమారులు ఉన్న ఆ కుటుంబం , వారికి ఉన్నంతలో ఆపదలో ఉన్న వారికి సహాయ సహకారాలు అందిస్తూ నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు అనే బైబిలు వాక్యాన్ని అనుసరించి నడుచుకోవడం ఎంతో ధన్యతతో కూడుకున్నదని పేర్కొన్నారు. ఏసుక్రీస్తు బోధనలు క్రైస్తవ సమాజానికే కాకుండా యావత్తు మానవాళికి మార్గానుసారమని ఆయన వెల్లడించారు. మణిమ్మ తన జీవిత కాలంలో క్రీస్తు పట్ల విశ్వాస పరమైన జీవితాన్ని గడిపారని ఆమె మరణం ఆ కుటుంబానికి తీరని లోటని, ఆ కుటుంబానికి దేవుని ఆదరణ తప్పకుండా ఉంటుందని రైట్ రెవరెండ్ చక్రధర్ రావు పేర్కొన్నారు. సమాజ చైతన్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుంటూరు పరిశుద్ధ రావు మాట్లాడుతూ దేవుని పట్ల విశ్వాసముతో జీవించిన దివంగతులు బిళ్ళా మణిమ్మ ఎంతో ధన్యురాలు అన్నారు. ఈ సందర్భంగా ఆదరణ కూడికకు విచ్చేసిన బంధువులు శ్రేయోభిలాషులు విశ్వాసులు రక్తసంబంధీకులు తదితరులు మణిమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు కార్యక్రమంలో నల్లపాడు ఏఈఎల్సీ సంఘ ప్రధాన కాపరి పిల్లి దేవదాసు, బిళ్ళా రాజేష్, బెజ్జం రమేష్,గద్దం రత్న కిరణ్ కుమార్, గుంటూరు అబ్రహం ఉదయ్,సూరి హారీష్, పచ్చల సత్యాన్వేష్,మేరుగా రత్నబాబు, గుంటూరు కోటయ్య, గోగులమూడి దయానందరావు, తలారి స్వరాజ్యబాబు,బిళ్ళా శేఖర్,బిళ్ళా రూబీ కిషోర్, సనత్, స్థానిక సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

MN 7 PAGE-GNTv:MN 7 PAGE-GNTv 01/01/2001 10:46 Page 1



# పల్నాడు జిల్లా వార్త

## రామప్ప గుడిలో ఘనం గా పంచామృత అభిషేకములు



**మాచర్ల కల్చరల్, అక్టోబర్ 25 (ప్రభాతవార్త):** పట్టణం లో ని జమ్మలమడక వెళ్లే రహదారి లో ని శ్రీ గంగా పర్వత వర్ధని శ్రీ చింతల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ( రామప్ప) గుడి లో ఆదివారం పౌర్ణమి సందర్భంగా ఉదయం 8 00గంటల కు స్వామివారి పార్వతి అమ్మవారికి, గంగమ్మ తల్లి వారికి పంచామృత అభిషేకములు నిర్వహించారు. అనంతరము ఉదయం 9 00 గంటల కు శ్రీ గణపతి హోమము శ్రీ లక్ష్మీ గణపతి హోమము , శ్రీ గాయత్రీ హోమము భువనగిరి తులసి రామ్ శర్మ ఆధ్వర్యంలో హోమ కార్యక్రమం, పూజా కార్యక్రమానంతరము నిర్వహించారు దేవాలయంకి విచ్చేసిన భక్తులకు రేకి అన్నదాన కార్యక్రమం జరిపారు.

## పొంచి ఉన్న విద్యుత్ ముప్పు కోతలు తప్పవా?

**పెరుగుతున్న విద్యుత్ వినియోగం..**
**సరఫరాపై ఒత్తిడివిద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని అధికారుల సూచ**
**అవసరమైన చోటే విద్యుత్ వినియోగించుకోవాలని విజ్ఞప్తి**



**కారంపూడి,అక్టోబర్ 25 ప్రభాతవార్త:** విద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సరఫరాపై ఒత్తిడి పెరిగే అవకాశాలు ఉన్నాయనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. వేసవి కాలంలో విద్యుత్ డిమాండ్ మరింత పెరిగితే సరఫరాలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్‌ను వృథా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

**అవసరానికి మించి వినియోగం వద్దు**

ఇళ్లలో, వ్యాపార సంస్థల్లో అవసరం లేని సమయంలో లైట్లు, ఫ్యాన్లు, ఇతర విద్యుత్ పరికరాలను ఆపివేయాలి. విద్యుత్‌ను అవసరమైన మేరకే వినియోగిస్తూ పొదుపు చర్యలు పాటించాలని సూచిస్తున్నారు.

**ముందస్తు జాగ్రత్తలతోనే మేలు**

విద్యుత్ డిమాండ్ పెరిగే పరిస్థితుల్లో వినియోగదారులు బాధ్యతాయుతంగా వ్యవహరించడం అవసరం. విద్యుత్ వృథాను అరికట్టడం ద్వారా సరఫరాపై ఒత్తిడిని తగ్గించేందుకు సహకరించాలని అధికారులు కోరుతున్నారు. విద్యుత్ కోతలపై స్పష్టమైన అధికారిక సమాచారం లేనందున, వినియోగదారులు వదంతులను నమ్మకుండా అధికారిక ప్రకటనలను గమనించాలని సూచిస్తున్నారు.

## రామకృష్ణను సత్కరించిన ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,అక్టోబరు 25,ప్రభాతవార్త :** రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ అసిస్టెంట్ డైరెక్టర్ ( టెక్నికల్ )గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేస్తున్న ప్రత్తిపాటి రామకృష్ణ రిటైర్మెంట్ కార్యక్రమం గుంటూరు నగరంలోని వి కన్వెన్షన్ నందు జరుగుచుండగా ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి ఉద్యోగ



విరమణ చేస్తున్న రామకృష్ణను దుస్సాలువతో సత్కరించి, అనేక సంవత్సరాలుగా ప్రభుత్వ ఉద్యోగంలో ఉంటూ తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న రామకృష్ణ సేవలను కొనియాడుతూ, వారి మిగిలిన శేష జీవితాన్ని ప్రజా సేవకు కృషి చేయాలని మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కోరారు. అనంతరం ప్రత్తిపాటి రామకృష్ణ మనవరాలి మొదటి పుట్టినరోజు సందర్భంగా, ఆ చిన్నారి యశ్విక అన్వి ను ఆశీర్వదించి, కేకు తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు.

## చిలకలూరిపేట పురపాలక ఎన్నికలపై తుది జాబితా విడుదల




**చిలకలూరిపేట,అక్టోబరు 25,ప్రభాతవార్త :** తుది జాబితా ప్రకారం చిలకలూరిపేట మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థులు 5 గురు మరియు వార్డు సభ్యుల అభ్యర్థులు 89 మంది పోటీలో ఉన్నట్లు తెలిపిన ఎన్నికల అధికారులుపోటీ చేయు చైర్ పర్సన్ మరియు వార్డు సభ్యులు అందరూ తేదీ.26.10.2026 సోమవారం ఉదయం 10.00 గంటలకు శ్రీ వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపము నందు జరుగు మీటింగ్ నకు హాజరు కావాలన్న ఎన్నికల అధికారులు పోలింగ్ జరుగు తేదీ : 01.11.2026, ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రము 5.00 గంటల వరకు 03.11.2026 న చిలకలూరిపేట ఏఎంజీ జూనియర్ కాలేజీలో ఉదయం 8.00 గంటల నుండి కౌంటింగ్ జరుగుతుందని అధికారులు తెలిపారు.

## విద్యార్థులను అభినందించిన ఏఎంజీ సంస్థ డైరెక్టర్

**చిలకలూరిపేట,అక్టోబరు 25,ప్రభాతవార్త :** ఏఎంజీ పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ అండర్ 17, 19 కేటగిరి విభాగాలలో బాల,బాలికలకు సెలక్షన్స్ ఏఎంజీ పాఠశాల హెచ్ఎం కృపాదానం అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో అన్ని విభాగాల పీడీ మరియు పీఈటీలు పాల్గొన్నారు. అండర్ 19 బాస్కెట్బాల్,నెట్ బాల్ ,కరాటే, కల్వరి పట్టు,



జరిగినాయి. ఈ పోటీలకు గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల నుంచి 320 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలను అండర్ 19 స్కూల్ గేమ్స్ కార్యదర్శి నరసింహ రావు, అండర్ 17 గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి వినయ్ కుమార్, పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ ఆర్గనైజింగ్ కార్యదర్శి పిచ్చయ్య, అడ్మిన్ కార్యదర్శి రషీదా పర్యవేక్షణలో జరిగాయి. ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులను ఏఎంజీ సంస్థ డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్ కంటి మహంతి, కురుష్ జిల్లా జట్లు ఎంపిక చేయబడినాయి. అండర్ 17 కల్వరి పట్టు అండర్ 14, 17 కురుష్ క్రీడలలో ఎంపికైన క్రీడాకారులు త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు. పల్నాడు జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘ అధ్యక్షులు ఖాదర్ మస్తాన్, కార్యదర్శి స్వర్ణ రాజు, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస రావు షేక్ కాసిం బుడే, ఇస్మాయిల్, గోవింద్, గోపి, మాధురి రాణి, సుజాత,కవి నాగరాజు నాగమణి, ఏఎంజీ వ్యాయామ ఉపాధ్యాయులు రాజు మరియు రాజేష్ పాల్గొన్నారు.

## చిలకలూరిపేట జడ్పీటీసీగా సుదర్శనం యేసురత్నం ఏకగ్రీవం!



**చిలకలూరిపేట,అక్టోబరు 25,ప్రభాతవార్త :** జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం (జడ్పీటీసీ) స్థానానికి జరిగిన ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి సుదర్శనం యేసురత్నం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసే సమయానికి బరిలో ఉన్న ఇతర అభ్యర్థులందరూ తమ నామినేషన్లను ఉపసంహరించుకో వడంతో, చివరకు సుదర్శనం యేసురత్నం ఒక్కరే పోటీలో నిలిచారు.రంగంలో ఒకే ఒక్క నామినేషన్ మిగలడంతో ఆయన ఎన్నిక లాంఛనప్రాయమైంది. ఈ మేరకు ఎన్నికల అధికారులు ఆయన ఏకగ్రీవ ఎన్నికను అధికారికంగా ఖరారు చేయవలసి ఉంది.యేసురత్నం ఏకగ్రీవంగా ఎన్నికవడం పట్ల ఆయన మద్దతుదారులు, స్థానిక నాయకులు, టీడీపీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. యేసు రత్నం ఏకగ్రీవ ఎన్నికల్లో పసుమరు గ్రామానికి చెందిన జాలాది సుబ్బారావు మండల పార్టీ అధ్యక్షులు మదన్ మోహన్, దశరథ రామయ్య, కొడవలి శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు. మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా యేసురత్నం పేర్కొన్నారు.



## ఎన్నికలు ముగిసే వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ రద్దు

**- పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లల్నాడు**



**మాచర్ల టౌన్ అక్టోబర్ 25 ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసే వరకు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్),రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలను రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల తెలిపారు.ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అర్జీలు సమర్పించేందుకు జిల్లా కలెక్టరేట్‌కు ప్రజలు రావద్దని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా క్షేత్రస్థాయిలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం (పీజీఆర్ఎస్)ను కూడా రద్దు చేసినట్లు వెల్లడించారు.కావున జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించి,ఎన్నికలు ముగిసే వరకు అర్జీల సమర్పణ కోసం కలెక్టరేట్‌కు రావద్దని జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల విజ్ఞప్తి చేశారు.

## అర్నాబ్ తుఫాను నేపథ్యంలో పల్నాడు జిల్లాలో మూడు విద్యుత్ కంట్రోల్ రూమ్‌లు

**- ఎస్.ఈ మస్తాన్ రావు**



**నరసరావుపేట క్రైమ్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** ఆర్నాబ్ తుఫాను నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులకు అంతరాయం లేకుండా సేవలు అందించేందుకు పల్నాడు జిల్లాలో మూడు కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసినట్లు జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ నల్లూరి మస్తాన్ రావు తెలిపారు. సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పి. పుల్లారెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 26వ తేదీ నుంచి 29వ తేదీ వరకు 24 గంటల పాటు కంట్రోల్ రూమ్‌లు పనిచేసేలా సిబ్బందిని నియమించినట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తుఫాను సయంలో ప్రజలు విద్యుత్ భద్రతా సూచనలు తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు. విద్యుత్ అంతరాయాలు ఏర్పడినప్పుడు లేదా సంబంధిత సమస్యలపై సమాచారం అందించేందుకు కింది కంట్రోల్ రూమ్ నంబర్లను సంప్రదించాలని కోరారు.పల్నాడు జిల్లాలో7661019447తో పాటు నరసరావుపేట డివిజన్:9440817539,మాచర్ల డివిజన్: 9440817531 నెంబర్లను సంప్రదించాలన్నారు.తుఫాను ప్రభావం ఉన్న సమయంలో విద్యుత్ తీగలు తెగిపడినా, విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నా వాటికి దూరంగా ఉండాలని, వాటిని తాకే ప్రయత్నం చేయరాదని సూచించారు. విద్యుత్ సంబంధిత సమస్యలు ఎదురైతే వెంటనే కంట్రోల్ రూమ్‌లకు సమాచారం అందించాలని నల్లూరి మస్తాన్ రావు కోరారు.

## విద్యార్థుల్లో కళా చైతన్యానికి వేదికగా బాలోత్సవాలు

**నవంబర్ 28, 29 తేదీల్లో నిర్వహణ**

**నరసరావుపేట టౌన్, అక్టోబర్ 25 ప్రభావార్త :** విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక ప్రతిభను వెలికితీసి, కళా నైపుణ్యాలను ప్రోత్సహించి,వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు పల్నాడు మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ వచ్చే నెలలో నిర్వహించనున్న బాలోత్సవంలో జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 15 వేల మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొననున్నట్లు




జిల్లా బాలోత్సవం వేదిక కానుందని పల్నాడు బాలోత్సవం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శిలు డాక్టర్ షేక్ మస్తాన్ షరీఫ్, కట్టా కోటేశ్వరరావు అన్నారు. ఆదివారం ఎస్ఎస్ఎన్ కళాశాలలో ఆడిటోరియంలో వచ్చే నెల 28, 29 తేదీల్లో నిర్వహింనున్న పల్నాడు బాలోత్సవం 4 వ పిల్లల పండుగ, ఉపాధ్యాయుల 2 వ రాష్ట్ర స్థాయి ఉపాధ్యాయుల సాంస్కృతిక ఉత్సవాల నిర్వహణా కమిటీ పరిచయ సభ జరిగింది. బాలోత్సవాన్ని విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లు, విద్యార్థుల భాగస్వామ్యం, కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు. అధ్యక్షులు డా. షేక్ తెలిపారు. విద్యార్థుల సమగ్ర వికాసానికి కళలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఎంతో అవసరమని కట్టా కోటేశ్వరరావు అన్నారు. బాలోత్సవాల నిర్వహణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శిలు డాక్టర్ ముత్తవరపు సురేష్ బాబు, దరువూరి శ్రావ్య పృద్వీరాజ్ (మేదరమెట్ల) ను సత్కరించారు. బాలోత్సవ 4 వ పిల్లల పండుగ నిర్వహణ కమిటీ అధ్యక్షులు డాక్టర్ ముత్తవరపు సురేష్ బాబు ఉవ్సాల నిర్వహణ నిమిత్తం రూ 4.5 లక్షల విరాళాన్ని అందించడం అభినందనీయమన్నారు. సమావేశంలో కమిటీసభ్యులు బిళ్ళ కంటి శ్రీనివాసరావు, ఉపాధ్యాయ మిత్రులు పాల్గొన్నారు.

## భీమిరెడ్డి సుగుణ భౌతికకాయానికి డాక్టర్ గోపిరెడ్డి నివాళులు



**నరసరావుపేట టౌన్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** నరసరావుపేట మంలం రంగారెడ్డిపాలెం గ్రామానికి చెందిన భీమిరెడ్డి సుగుణ ఆదివారం కన్నుమూ శారు. మరణవార్త తెలుసుకున్న పల్నాడు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆమె భౌతికకాయానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సుగుణ కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతి పట్ల సంతాపాన్ని, కుటుంబ సభ్యులకుతన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భగవంతుడు కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వెంట వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఎంపీ శ్రీకృష్ణదేవరాలును మర్యాదపూర్వంగా కలిసిన కపలవాయి కుటుంబ సభ్యులు

**నరసరావుపేట టౌన్, అక్టోబర్ 25, ప్రభావార్త:** నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాలును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బంగారు, వెండి నగల వర్తక సంఘం అధ్యక్షులు కపలవాయి విజయ్ కుమార్ ఆదివారం మర్యాదపూర్వంగా కలిశారు. గుంటూరులోని బృందావన్ గార్డెన్స్‌లో ఉన్న ఎంపీ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో కపలవాయి విజయ్ కుమార్ తన కుటుంబ సభ్యులు కలిశారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్, డాక్టర్ జ్ఞానేశ్వరి, డాక్టర్ చింతా రామకృష్ణ, డాక్టర్ వాసవితో కలిసి ఎంపీని కలిశారు.ఈ సందర్భంగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాలుతో కపిలవాయి విజయ్ కుమార్, ఆయన కుటుంబ సభ్యులు ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ మర్యాదపూర్వక సమావేశంలో పలువురు ప్రముఖ వైద్యులు పాల్గొన్నారు.



## యడ్లపాడు మండలంలో ఆరు ఎంపీటీసీ నామినేషన్లు ఉపసంహరణ



**యడ్లపాడు, అక్టోబర్ 25, (ప్రభాతవార్త :** మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎంపీటీసీ నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియలో భాగంగా ఆరు నామినేషన్లను అభ్యర్థులు ఉపసంహరించుకున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వై. నాగయ్య తెలిపారు. మండలంలోని మొత్తం 16 ఎంపీటీసీ స్థానాలకు 47 నామినేషన్లు దాఖలవగా, ఉపసంహరణ ప్రక్రియలో ఆరు నామినేషన్లను వెనక్కి తీసుకున్నట్లు వెల్లడించారు.గ్రామాల వారీగా చంగీజ్‌ఖాన్‌పేటలో రెండు నామినేషన్లు, లింగారావుపాలెం, కొండవీడు, తిమ్మాపురం2, కారుచోలలో ఒక్కొక్క నామినేషన్ చొప్పున ఉపసంహరణ జరిగినట్లు ఆర్వో వివరించారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ఉపసంహరణ ప్రక్రియ కొనసాగుతోందని, ఈ ప్రక్రియ మరో రెండు రోజులు కొనసాగుతుందని తెలిపారు. అనంతరం ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులపై స్పష్టత రానుందని పేర్కొన్నారు.

## సత్తెనపల్లి మున్సిపల్ ఎన్నికల తుది అభ్యర్థుల జాబితా విడుదల

**36 వార్డులకు 83 మంది అభ్యర్థులు**

**సత్తెనపల్లి, అక్టోబర్ 25, (ప్రభాతవార్త):** సత్తెనపల్లి పురపాలక సంఘం రెండో సాధారణ ఎన్నికలకు సంబంధించి తుది పోటీదారుల జాబితా ఆదివారం విడుదలైంది. మున్సిపాలిటీలోని 36 వార్డులకు సంబంధించి మొత్తం 83 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నట్లు వెల్లడైంది. వార్డుల వారీగా పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి పార్టీల వివరాలు ఇలా ఉన్నాయి.

**వార్డుల వారీగా తుది అభ్యర్థుల జాబితా**

1వ వార్డు: వరికల్లు రమాదేవి (వైఎస్సార్సీపీ), మునిని వరలక్ష్మి (టీడీపీ). 2వ వార్డు: అంగలూరి సావిత్రి (టీడీపీ), బర్నే గురు లక్ష్మి (వైఎస్సార్సీపీ).3వ వార్డు: కేతావత్ పార్వతి (జనసేన), రామావత్ కోటేశ్వరరావు నాయక్ (వైఎస్సార్సీపీ).4వ వార్డు: వేదులపల్లి స్వరూప రాణి (వైఎస్సార్సీపీ), వేసాల ధనలక్ష్మి (టీడీపీ).5వ వార్డు: మాడా నాగ రమేష్ కుమార్ (బీజేపీ), యక్కల గురు (వైఎస్సార్సీపీ), మారం సాంబశివరావు (స్వతంత్ర), అప్పురపు నరేంద్ర కుమార్ (స్వతంత్ర), అప్పురపు సూర్య కుమారి (స్వతంత్ర).6వ వార్డు: పోటీదారులు లేరు. ఏకగ్రీవంపై స్పష్టత రావాల్సి ఉంది.7వ వార్డు: తోట అంబిక (టీడీపీ), షేక్ సైదా (వైఎస్సార్సీపీ).8వ వార్డు: షేక్ బాషా (వైఎస్సార్సీపీ), చల్లా కోటేశ్వరరావు (టీడీపీ).9వ వార్డు: బచ్చు దేవిక లక్ష్మి (టీడీపీ), కోనటం స్వాతి (వైఎస్సార్సీపీ).10వ వార్డు: రేపూడి విజయకుమారి (వైఎస్సార్సీపీ), అంకాల శశిదేవి (టీడీపీ), గుజ్జర్లపూడి ఝాన్సీ (స్వతంత్ర).11వ వార్డు: గుజ్జర్లపూడి కృపావరం (వైఎస్సార్సీపీ), బండారు నాగరాజు (టీడీపీ), బక్కా విఘ్నేశ్వర స్వామి (స్వతంత్ర).12వ వార్డు: పెద్దింటి గోవిందమ్మ (వైఎస్సార్సీపీ), సాదనం సత్యవాణి (టీడీపీ).13వ వార్డు: గుజ్జర్లపూడి మీనా (వైఎస్సార్సీపీ), చిలక వాణి (టీడీపీ).14వ వార్డు: చుక్కపల్లి నారాయణ స్వామి (టీడీపీ), చిలక సురేంద్ర (వైఎస్సార్సీపీ).15వ వార్డు: చుక్కపల్లి వెంకట శిరీష (టీడీపీ), లోకా కళ్యాణి (వైఎస్సార్సీపీ).16వ వార్డు: కాటేపల్లి శ్రీదేవి (వైఎస్సార్సీపీ), నోముల మహాలక్ష్మి (టీడీపీ).17వ వార్డు: ఘనమనేని భారతి (టీడీపీ), మద్దిబోయిన సుమలత (వైఎస్సార్సీపీ), చింతల అరుణ కుమారి (స్వతంత్ర).18వ వార్డు: గంటా పద్మావతి (టీడీపీ), గద్దం శ్రీలత (వైఎస్సార్సీపీ), సర్వేపల్లి శివ పార్వతి (స్వతంత్ర).19వ వార్డు: షేక్ నసీరున్నిసా (వైఎస్సార్సీపీ), షేక్ మహిబున్నిసా (టీడీపీ).20వ వార్డు: గద్దం కోకిల (టీడీపీ), గంటా రాధిక (వైఎస్సార్సీపీ), మొగిలిపాలపు రామకుమారి (సీపీఐఎం).21వ వార్డు: కంభంపాటి మరియదాసు (టీడీపీ), కంభంపాటి మార్క్ (వైఎస్సార్సీపీ).22వ వార్డు: ఆరేపల్లి ఏడుకొండలు (టీడీపీ), పంతంగి ప్రభాకరరావు (సీపీఐఎం), సెగ్గెం ఆంజనేయులు (వైఎస్సార్సీపీ).23వ వార్డు: షేక్ నాగుల్ షరీఫ్ (వైఎస్సార్సీపీ), సంగెపు వెంకట్రామయ్య (జనసేన).24వ వార్డు: అవ్వారు ప్రసాదరావు (సీపీఐఎం), దుల్లిపల్లా మెహర్ బాబు (వైఎస్సార్సీపీ), సిరిగిరి మణికంఠ (జనసేన).25వ వార్డు: కటూరి శ్రావ్య (వైఎస్సార్సీపీ), జోరిగె జ్యోతి (టీడీపీ), నామాల పుష్పలత (స్వతంత్ర).26వ వార్డు: అంగులూరి జయంతి (టీడీపీ), కరంపూడి సావిత్రి (వైఎస్సార్సీపీ).27వ వార్డు: చౌటా శ్రీనివాసరావు (టీడీపీ), చండాలూరి నరసింహారావు (వైఎస్సార్సీపీ).28వ వార్డు: అమ్మిశెట్టి కోటి రత్నారావు (జనసేన), వల్లెం శ్రీనివాసరావు (టీడీపీ), సంకుల తిరుపతిరావు (వైఎస్సార్సీపీ), అమ్మిశెట్టి సాయి ప్రసన్న (స్వతంత్ర).29వ వార్డు: షేక్ షహీనా సుల్తానా (టీడీపీ), షేక్ హాలీమా (వైఎస్సార్సీపీ).30వ వార్డు: కందకట్ల శంకరరావు (బీజేపీ), చల్లంచర్ల కళ్యాణ్ (వైఎస్సార్సీపీ).31వ వార్డు: అడుసుమల్లి కృష్ణకుమారి (టీడీపీ), షేక్ ముంతాజ్ బేగం (వైఎస్సార్సీపీ).32వ వార్డు: షేక్ పెద్ద మస్తాన్ వలి (టీడీపీ), షేక్ ముక్తార్ (వైఎస్సార్సీపీ).33వ వార్డు: నూర్బాషా జానీ బాబు (టీడీపీ), షేక్ మహమ్మద్ గని (వైఎస్సార్సీపీ).34వ వార్డు: షేక్ మహబూబ్ షరీఫ్ (టీడీపీ), షేక్ మోలాలి (వైఎస్సార్సీపీ).35వ వార్డు: షేక్ చాంద్ బాషా (వైఎస్సార్సీపీ), షేక్ నాగుల్మీరా (టీడీపీ).36వ వార్డు: చిల్లపల్లి పద్మావతి (వైఎస్సార్సీపీ), మామిడి దివ్య వాణి (జనసేన).

**ఎన్నికలపై సర్వత్రా ఆసక్తి**

సత్తెనపల్లి మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి తుది అభ్యర్థుల జాబితా విడుదల కావడంతో రాజకీయ వర్గాల్లో ఎన్నికల సందడి నెలకొంది. వివిధ పార్టీల అభ్యర్థులు తమ తమ వార్డుల్లో ప్రజల మద్దతు కూడగట్టేందుకు ప్రచారానికి సిద్ధమవుతున్నారు. వార్డుల వారీగా అభ్యర్థుల బలాబలాలు, రాజకీయ సమీకరణాలు, స్థానిక సమస్యలు ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. దీంతో సత్తెనపల్లి మున్సిపల్ ఎన్నికలపై ప్రజల్లో ఆసక్తి పెరుగుతోంది.

## సత్తెనపల్లి మున్సిపల్ చైర్మన్ స్థానానికి ముగ్గురు అభ్యర్థులు తుది జాబితా విడుదల

సత్తెనపల్లి, అక్టోబర్ 25 (ప్రభాత వార్త): పల్నాడు జిల్లా సత్తెనపల్లి మున్సిపాలిటీ చైర్మన్ పదవికి పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా విడుదలైంది. చైర్మన్ స్థానాన్ని దక్కించుకునేందుకు మూడు పార్టీలకు చెందిన ముగ్గురు అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు.

**చైర్మన్ పదవికి పోటీ చేస్తున్న అభ్యర్థులు**

మారెళ్ల రామాంజనేయులు - తెలుగుదేశం పార్టీ (టీడీపీ).షేక్ నాగూర్ మీరాన్ - వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్సీపీ).విమల ధరణికోట - కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) (సీపీఎం).

చైర్మన్ పీఠంపై ఆసక్తిసత్తెనపల్లి మున్సిపల్ చైర్మన్ పదవికి ముగ్గురు అభ్యర్థులు పోటీలో ఉండటంతో రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ప్రధాన పార్టీల అభ్యర్థులు చైర్మన్ పీఠాన్ని దక్కించుకునేందుకు తమ వ్యూహాలకు పదును పెడుతున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థుల బలాబలాలు, వార్డుల వారీగా లభించే మద్దతు కీలకంగా మారనున్నాయి.

## ఓగూరి కిరణ్ కు మిస్టర్ ఇంటర్నేషనల్ సీ ఆఫ్ ఆరెంజ్ పరేడ్ బిరుదు



**నరసరావుపేటటౌన్, అక్టోబర్25 ( ప్రభాతవార్త):** పల్నాడు జిల్లా నరరావుపేటకు చెందిన ఓగూరి కిరణ్ కాంత్ అమెరికాలో అంతర్జాతీయ గుర్తింపు సాధించారు.తెలుగు ప్రజలకు గర్వకారణంగా నిలిచారు. అమెరికాలోని ఓక్లహోమా రాష్ట్రం స్టిల్‌వాటర్‌లో ఉన్న ఓక్లహోమా స్టేట్ యూనివర్సిటీలో అక్టోబర్ 24న నిర్వహించిన ప్రతిష్ఠాత్మక "సీ ఆఫ్ ఆరెంజ్ పరేడ్" కార్యక్రమంలో ఆయన"మిస్టర్ ఇంటర్నేషనల్ - సీ ఆఫ్ ఆరెంజ్ పరేడ్" అనే విశిష్ట బిరుదును అందుకున్నారు. వాగ్దేవి జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ఓగూరి నాగేశ్వరరావు తనయుడైన కిరణ్ కాంత్ భారతదేశం తరఫున పాల్గొని త్ర్యేక గుర్తింపు పొందం విశేషం. అమెరికా గడ్డపై అంతర్జాతీయ స్థాయిలో ఆయన సాధించిన ఈ గౌరవం పట్టణంతో పాటు పల్నాడు జిల్లా,ఏపీకి గౌరవాన్ని తెచ్చింది.స్థానికంగా విద్యాభ్యాసం సాగించి అంతర్జాతీయ వేదికపై గుర్తింపు పొందిన కిరణ్ యుతలోస్ఫూర్తిని నింపారు. ప్రతిభ, పట్టుదతో ముందుకు సాగితే అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని కిరణ్ కాంత్ సాధించిన ఘత చాటిచెబుతోంది.

## ఆల్ ఇండియా క్రాస్ కంట్రీ పోటీలకు కృష్ణేణి విద్యార్థులు ఎంపిక

**నరసరావుపేట టౌన్, అక్టోబర్ 25 ప్రభావార్త :** ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర కళాశాలల క్రాస్ కంట్రీ పురుషులు, మహిళలు పోటీలు ఈనెల 23, 24 తేదీలలో కె.వి.ఆర్ అండ్ ఎం .కె .ఆర్ డిగ్రీ కళాశాల ఖాజీపాలెం లో నిర్వహించడం జరిగింది. ఇందులో మహిళల క్రాస్ కంట్రీ ఛాంపియన్షిప్ లో తమ కళాశాలకు చెందిన జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం సాధించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తెలిజేశారు. కృష్ణవేణి డిగ్రీ కళాశాలకు చెందిన ఎం .చౌడేశ్వరి



మొదటి స్థానం, పి.నాగ చందు నాలుగవ స్థానం,ఎం. సామ్రాజ్యం ఐదవ స్థానం సాధించి విశ్విద్యాలయం క్రాస్ కంట్రీ జట్టుకు ఎంపిక కావడం జరిగింది. ఎంపికైన క్రీడాకారులకు కర్ణాటకలోని మంగుళూరు యూనివర్సిటీలో నవంబరు 11న నిర్వహించే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ క్రాస్ కంట్రీ పోటీలలో పాల్గొంటారన్నారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు , డైరెక్టర్ కె.నాసరయ్య, ఫిజికల్ డైరెక్టర్ ఈదర ఆది బాబు, ఎస్.కె సర్దార్,జి. శివన్నారాయణ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

# బాపట్ల జిల్లా వార్త



## వైభవంగా వాల్మీకి జయంతి వేడుకలు

రేపల్లె, అక్టోబరు 25, ప్రభాతవార్త:భట్టి ప్రోలు మండలంలోని ఐలవరం శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో ఆదివారం ఆదికవి వాల్మీకి జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ పొన్నపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీ వరకు "శ్రీరామ జయ రామ జయ జయ రామ" అనే విజయ తారకమంత్రాన్ని రామాలయాల్లో భజన సంకీర్తనగా ఆలపించాలన్నారు.రత్నాకరుడు అనే కిరాతకుడు దోపిడీలు చేసి జీవనం కొనసాగిస్తుండగా సప్త రుషుల బోధనతో నారద మహర్షి ఉపదేశంతో 'రామా' అనే జపం చేస్తూ జ్ఞానవంతుడై శ్రీమద్రామాయణం రచించి ఆదికవిగా చరిత్రలో నిలిచారని వివరించారు.జిల్లా మహిళా కన్వీనర్ బొలగాని విజయలక్ష్మి ప్రసంగిస్తూ నవంబరు 1వ తేదీ నుండి 20వ తేదీ వరకు లక్ష్మణానంద సరస్వతి స్వామిని స్మరిస్తూ ధర్మ రక్షా దినోత్సవాలు నిర్వహించుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు,బొలగాని వెంకటేశ్వర్లు,మండల సహ కన్వీనర్ వామనపల్లి కోటేశ్వరరావు,నగర సంకీర్తన కన్వీనర్ కొసనం భాస్కర వెంకటరమణ,భజన గురువు కౌతరపు సుబ్రహ్మణ్య ప్రసాద్,రామిశెట్టి సత్యమోహన్‌రావు,ఆకురాతి పూర్ణయ్య,వి.నాగులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## సేవా దృక్పథం,సాధనతోనే పరిపూర్ణ జీవనం

### నలుగురి ప్రాణాలు కాపాడిన మత్స్యకారులకు సత్కారం

**బాపట్ల,అక్టోబర్25,ప్రభాతవార్త.ప్రతినిధి:** సమాజ సేవతో పాటు క్రమశిక్షణ, ధ్యానం, నిరంతర ఆధ్యాత్మిక సాధనతోనే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని పలువురు వక్తలు ఆకాంక్షించారు.స్థానిక చీల్ రోడ్డులోని



ఈకో హౌస్‌లో ఆదివారంమానవతా స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సంస్థ అధ్యక్షుడు గురజాల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా గురజాల శ్రీనివాసరావు మాట్లాడుతూనిరుపేద విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ పరీక్షకు ఉచిత శిక్షణతో పాటు స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్నామన్నారు.అలాగే పట్టణంలోని బృందావనం హిందూ స్మశానవాటిక అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న లయన్ దండే యజ్ఞనారాయణ మాట్లాడుతూనేటి ఉరుకుల పరుగుల జీవితంలో ధ్యానం, నిరంతర సాధన ద్వారానే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు.ఈ సందర్భంగా ఇటీవల సూర్యలంక సముద్ర తీరంలో ప్రమాదంలో చిక్కుకున్న నలుగురు యువకులను తమ ప్రాణాలను పణంగా పెట్టి రక్షించిన మత్స్యకారులు మోపిదేవి కనకరాజు,మోపిదేవి వంశీలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.లయన్ దండే యజ్ఞనారాయణ ప్రియాంక దంపతులు ఆ మత్స్యకారులను దుస్తులతో సత్కరించి, ఒక్కొక్కరికి 5,000 చొప్పున నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు.అనంతరం బాపట్ల శ్రీరామచంద్ర మిషన్ హెడ్ మానం మల్లేశ్వరి ధ్యానం ప్రాముఖ్యతను వివరించారు.సంస్థ కార్యదర్శిజ్యోత్స్న గత ఏడాది చేపట్టిన సేవా కార్యక్రమాల నివేదికను సమర్పించగా, వైస్ చైర్మన్ తోట రామాంజనేయులు మాట్లాడుతూ సంస్థ మరిన్ని విస్తృత సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రజల సహకారం అవసరమని కోరారు.ఈ సమావేశంలో సంస్థ సభ్యులు ఎం. జ్యోతిర్మయి, సిహెచ్. కేశవులు, కరణం రవీంద్రబాబు, ఎస్.కె. హస్మతార, బి. సింగారావు, ఎం. రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో పోటీ చేసే అభ్యర్థులు వీరే : కమిషనర్ సాంబశివరావు

రేపల్లె, అక్టోబరు 25, ప్రభాతవార్త:నవంబరు 1వ తేదీ జరిగే మున్సిపల్ ఎన్నికల్లో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పదవికి 5గురు,36 వార్డుల్లో కౌన్సిలర్ పదవి కోసం 83 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నట్లు సహాయ ఎన్నికల అధికారి,మున్సిపల్ కమీషనర్ కాకర్ల సాంబశివరావు ప్రకటించారు.ఆదివారం అభ్యర్థుల వివరాలను వెల్లడించారు.మున్సిపల్ ఛైర్‌పర్సన్ అభ్యర్థులుగా కర్రా అవర్ణ(తెదేపా),చిమటా లక్ష్మి(వైఎస్ఆర్‌సిపి) ,అంద్రాజు శిరీష(బిఎస్‌పి) ,రామనాథం అనూష(ఐఎన్‌సి),గుత్తికొండ వీణ(ఇండిపెండెంట్) పోటీ చేస్తున్నారు.కౌన్సిలర్ పదవి కోసం 1వ వార్డు నుండి కొలుసు రామకృష్ణ(తెదేపా),గొరిపర్తి గోపి(వైఎస్ఆర్‌సిపి),2వ వార్డు నుండి దేవగిరి రాజేష్‌కుమార్(ఇండిపెండెంట్),షేక్ రజాక్(వైఎస్ఆర్‌సిపి), రాసంశెట్టి మహేష్(జనసేన),3వ వార్డు నుండి గొరికపూడి సుధీర్(వైఎస్ఆర్‌సిపి),పరిశా రాజు(జనసేన),4వ వార్డు నుండి బొలిశెట్టి భార్గవి(వైఎస్ఆర్‌సిపి), జి.నాగ స్రవంతి(జనసేన),చదలవాడ శ్రీలక్ష్మి(ఇండిపెండెంట్), దేవిశెట్టి శివనాగిని (ఇండిపెండెంట్),5వ వార్డు నుండి కెవిఎన్‌వి ప్రసాదరావు(తెదేపా),పెనుమూడి వెంకటేశ్వరరావు(వైఎస్ఆర్‌సిపి), 6వ వార్డు నుండి బొంతు మణి(తెదేపా),నీలా రమాదేవి(వైఎస్ఆర్‌సిపి),7వ వార్డు నుండి నాగమల్లి మద్దుల(తెదేపా),సజ్జా పద్మావతి(వైఎస్ఆర్‌సిపి),మద్దుల శ్రావణి(ఇండిపెండెంట్),8వ వార్డు నుండి యెల్లూరి రోహిణి(బిజెపి),వీసం నాగలక్ష్మి(వైఎస్ఆర్‌సిపి),9వ వార్డు నుండి అంకిశెట్టి భార్గవి(తెదేపా),మహ్మద్ తబస్సుమ్ అబ్బాస్(వైఎస్ఆర్‌సిపి),దేవిశెట్టి శివనాగిని(ఇండిపెండెంట్),10వ వార్డు నుండి వి.నాగమారుతి కుమారి(జనసేన),తాజున్నీసా సయ్యద (వైఎస్ఆర్‌సిపి),11వ వార్డు నుండి పొన్నూరు గౌరీరామకుమారి(తెదేపా), చేబ్రోలు కావ్య(వైఎస్ఆర్‌సిపి),12వ వార్డు నుండి రెడ్డి వెంకటేశ్వరరావు(తెదేపా),తోట శివ వెంకట కృష్ణ(వైఎస్ఆర్‌సిపి) ,13వ వార్డు నుండి దాసరి మంజుల(తెదేపా),కర్రా ఝాన్సీ (వైఎస్ఆర్‌సిపి), 14వ వార్డు నుండి యార్లగడ్డ సాంబశివరావు(తెదేపా), ఎం.శ్రీవాణి( వైఎస్ఆర్‌సిపి),కె.తిరువెంకటపవన్‌కుమార్ (ఇండిపెండెంట్),15వ వార్డు నుండి కొండవీటి అగస్త్రి(తెదేపా),ఉల్లంగుంట సాయిరాం(వైఎస్ఆర్‌సిపి),16వ వార్డు నుండి టి.రాంబాబు(వైఎస్ఆర్‌సిపి), కుంభా తిరుపతయ్య(తెదేపా),17వ వార్డు నుండి కన్నా రాజకుమారి(వైఎస్ఆర్‌సిపి),పంతాని నాగమల్లేశ్వరి(తెదేపా),18వ వార్డు నుండి బత్తుల వెంకట నాగరాజు(వైఎస్ఆర్‌సిపి),అన్నె సుధ(తెదేపా),ఉప్పు అంకమరావు( ఇండిపెండెంట్), 19వ వార్డు నుండి అల్లూరి సువర్ణ కమలకుమారి (వైఎస్ఆర్‌సిపి),మేకా దుర్గాభవాని (తెదేపా), 20వ వార్డు నుండి మేరుగ ఎస్తేరు రాణి (వైఎస్ఆర్‌సిపి),గమిడి సుమతి(తెదేపా),21వ వార్డు నుండి అకురాతి గంగమ్మ (తెదేపా),కరేటి శేషగిరిరావు (వైఎస్ఆర్‌సిపి), 22వ వార్డు నుండి యల్లావుల ఓం ప్రకాష్( వైఎస్ఆర్‌సిపి),ఆదిన సుభాషిణి (జనసేన), 23వ వార్డు నుండి దున్నా జయప్రద( తెదేపా), దున్నా రాంబాబు (వైఎస్ఆర్‌సిపి),



24వ వార్డు నుండి సూరగాని మాణిక్యమ్మ(తెదేపా),సైకం చిన్నారి (వైఎస్ఆర్‌సిపి), 25వ వార్డు నుండి పంతగాని ప్రేమలత(తెదేపా), కె.జె.రత్నాకర్(వైఎస్ఆర్‌సిపి), చిక్కాల మణిలాల్(సిపిఎం),26వ వార్డు నుండి బట్టు శ్వేత(తెదేపా),గుజ్జర్లమూడి అమూల్య(వైఎస్ఆర్‌సిపి),27వ వార్డు నుండి షేక్ అషిఫన్(తెదేపా),షేక్ లాల్ బీ(వైఎస్ఆర్‌సిపి),28వ వార్డు నుండి కె.రేఖ(తెదేపా),నన్నెపాముల నాగలక్ష్మి(వైఎస్ఆర్‌సిపి),జి. జయరాణి (ఇండిపెండెంట్),29వ వార్డు నుండి షేక్ శివనందిని(వైఎస్ఆర్‌సిపి), కొండేటి తిరుపతమ్మ(తెదేపా),30వ వార్డు నుండి కర్రి వెంకటకృష్ణా రెడ్డి(వైఎస్ఆర్‌సిపి), అంద్రాజు రామరాజు (బిఎస్‌పి),తులసి దుర్గాప్రసాద్(తెదేపా),31వ వార్డు నుండి బొలిశెట్టి లక్ష్మీ నాగశ్రీ(ఇండిపెండెంట్), సిహెచ్.శిల్ప (వైఎస్ఆర్‌సిపి),బొలిశెట్టి సత్యనారాయణ(తెదేపా),32వ వార్డు నుండి షేక్ జమీర్(తెదేపా),లోయ నాగరాజు(వైఎస్ఆర్‌సిపి),కరేటి శేషగిరిరావు (ఇండిపెండెంట్),33వ వార్డు నుండి షేక్ అబ్దుల్ కుద్దూస్ (వైఎస్ఆర్‌సిపి),ఎండి రుక్సా(తెదేపా),34వ వార్డు నుండి షేక్ తాజున్నీసా(వైఎస్ఆర్‌సిపి),షేక్ షమీమ్ సుల్తానా(తెదేపా),36వ వార్డు నుండి కొలుసు శ్రీనివాసరావు(వైఎస్ ఆర్‌సిపి),డొక్కు గోపీనాథ్ (తెదేపా)లు పోటీ చేస్తున్నారు.35వ వార్డు నుండి కొలుసు ప్రశాంతి(తెదేపా) ఏకగ్రీవంగా ఎన్నికైనందున ఆ వార్డులో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పదవికి మాత్రమే ఎన్నికలు జరుగుతాయని కమీషనర్ సాంబశివరావు తెలిపారు.పోటీ చేసే అభ్యర్థులకు గుర్తులు కేటాయించినట్లు పేర్కొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

### -మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు

**పొన్నూరు, అక్టోబర్ 25,ప్రభాతవార్త:** మునిసిపల్ ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా అందుకు అన్ని విధాలుగా సద్దంగా ఉండేందుకే ప్రభుత్వం కృషి చేస్తోందని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు తెలిపారు. ఇటీవల



ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మునిసిపల్ పరిధిలో ఫోటో ఓటర్ల జాబితాను సిద్ధం చేసిన అధికారులు ఆ జాబితాను ఈ నెల 25వ తేదీన ప్రచురించిన విషయం పాఠకులకు విధితమే. గతంలో పురపాలక సంఘంలో 31వార్డులు ఉండేవని, ఆ తర్వాత వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పురపాలక సంఘంలో కొన్ని గ్రామాలను విలీనం చేస్తూ 35వార్డులకు పెంచారన్నారు. ప్రస్తుతం ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొన్ని గ్రామాలను పురపాలక సంఘంలో విలీనం చేస్తూ 40వార్డులకు పెంచడం జరిగింది. ప్రస్తుతం రాష్ట్రంలో మునిసిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలో మునిసిపల్ పరిధిలో ఎన్ని వార్డులలో పోలింగ్ బూత్‌లు ఉన్నాయి...వాటిలో మౌలిక వసతుల పరిస్థితిని తెలుసుకునేందుకు మునిసిపల్ అధికారులు చర్యలు చేపట్టినట్లు కమిషనర్ తెలిపారు. పోలింగ్ బూత్‌లలో విద్యుత్, గాలి, వెలుతురు, తాగునీరు, వికలాంగులు కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఓటు వేసేందుకు అవసరమైన మౌలిక వసతులను గుర్తించడం, లేని చోట కల్పించడం వంటివి చేపట్టేందుకు ఈ సర్వే చేపట్టినట్లు చెప్పారు. మునిసిపల్ కమిషనర్ వెంట మునిసిపల్ డిఇ వెంకయ్యచౌదరి, పట్టణ ప్రణాళికాధికారి రఘురాం, సర్వేయర్ షోయబ్, ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు, డిప్యూటీ ఎంపిడిఓ వేముల శ్రీనివాసరావు తదితరులున్నారు.

## మెడికల్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

### ప్రముఖ వైద్య గుండె వైద్య నిపుణులు రవిశంకర్



**కొల్లిపర, అక్టోబరు 25 (ప్రభాతవార్త) :** గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న మెడికల్ క్యాంపులను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ గుండె వైద్య నిపుణులు టి.రవిశంకర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రం కొల్లిపర పాల కేంద్రం కళ్యాణ మండపంలో కొడాలి హాస్పటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెడికల్ క్యాంపు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. శ్రేష్ఠ ఎఫ్ ఫేషి ఛైర్మన్ నేర్ల కుటుంబరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వైద్య శిబిరంలో రవిశంకర్ మాట్లాడుతూ ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం పనికిరాదని నిర్లక్ష్యం కారణంగా ఒక్కొక్కసారి ప్రాణాలు పోయే అవకాశం ఉందని చెప్పారు. బిపి, షుగర్ వ్యాధి గ్రస్తులు ప్రతినెలా వైద్య పరీక్షలను తప్పని సరిగా చేయించుకోవాలన్నారు. మెడికల్ క్యాంపుల ద్వారా దీర్ఘకాలిక రోగాలను గుర్తించడానికి అవకాశం ఉందన్నారు. ప్రముఖ వైద్య నిపుణులు కొడాలి దశరథ్‌బాబు మాట్లాడుతూ వైద్యుల సలహాల మేరకు బిపి, షుగర్ వ్యాధి గ్రస్తులు నిత్యం మందులు వాడుకోవాలన్నారు. అనంతరం వైద్యాధికారులు రోగులను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

## ప్రజల పరిశీలనార్థం సమగ్ర ఓటర్ల జాబితా ప్రచురణ : మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు

**పొన్నూరు, అక్టోబర్ 25,ప్రభాతవార్త:** ప్రజలు, ఓటర్ల పరిశీలనార్థం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సమగ్ర ఓటర్ల జాబితాలను 2026 జనవరి 1వ తేదీ అర్హత ప్రాతిపదికగా సిద్ధం చేయడం జరిగిందని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు తెలిపారు. పొన్నూరు పురపాలక సంఘం పరిధిలో 1నుండి 40వార్డులకు సంబంధించిన వార్డుల వారీ ఫోటో ఓటర్ల జాబితాను సిద్ధం చేశామన్నారు. పొన్నూరు పురపాలక సంఘం కార్యాలయంతోపాటు జిల్లా కలెక్టర్ కార్యాలయం, తెనాలి రెవెన్యూ డివిజనల్ కార్యాలయం, పొన్నూరు తహశీల్దార్ కార్యాలయం, ఎంపిడిఓ కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయ నోటీసు బోర్డులలో పరిశీలనార్థం ఉంచినట్లు కమిషనర్ ముప్పాళ్ళ తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ పిన్నిబోయిన పోతురాజు, పట్టణ ప్రణాళికాధికారి రఘురాం, ఇతర సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.



## ఎన్నికల నియమావళిని తప్పని సరిగా పాటించాలి : ఎస్సై ప్రసాద్

**కొల్లిపర, అక్టోబరు 25 (ప్రభాతవార్త) :** ఎన్నికల నియమావళిని తప్పని సరిగా పాటించాలని కొల్లిపర ఎస్సై ప్రసాద్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వల్లభాపురం, మున్నంగి, కొల్లిపర, తూములూరు తదితర గ్రామాల్లో జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు దగ్గర పడటంతో పోలీసులు వాహనాలు తనిఖీ ముమ్మరం చేశారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఎస్సై ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రతి వాహనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ వాహనదారులు తమ వెంట నగదు తీసుకువెళ్ళేటప్పుడు నగదుకు సంబంధించిన వివరాలను ఆధారాలను పోలీసులకు చూపాల్సి ఉంటుందన్నారు. వాహన దారులు కూడా తనిఖీకి సహకరించాలన్నారు. ధనం, మద్యం ఆశచూపి ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. తనిఖీ సమయంలో ఆధారాలు చూపకపోతే సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసి నగదు, వాహనాన్ని సీజ్ చేయనున్నట్లు తెలిపారు.



## పురపాలక సంఘ పరిధిలో 60,200మంది ఓటర్లు

### -మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు

పొన్నూరు, అక్టోబర్ 25,ప్రభాతవార్త: పొన్నూరు పురపాలక సంఘం పరిధిలో 40వార్డులు ఉన్నాయని, 60,200మంది ఓటర్లుగా నమోదై ఉన్నట్లు మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు తెలిపారు. ఇందులో 28,679మంది పురుషులు కాగా, 31,516మంది స్త్రీలు, ఇతరులు ఐదుగురు ఉన్నట్లు తెలిపారు. వార్డుల వారీగా పరిశీలిస్తే 1వ వార్డులో పురుషులు-787, స్త్రీలు-819 (1606), 2వ వార్డు-పురుషులు-670, స్త్రీలు-724,(1394), 3వ వార్డు-పురుషులు-663, స్త్రీలు-662,(1325), 4వ వార్డు-పు-745, స్త్రీలు-775(1520), 5వ వార్డు-పు-661, స్త్రీలు-719, ఇతరులు ఒకరు(1381), 6వ వార్డు-పు-638, స్త్రీలు-743(1381), 7వ వార్డు-పు-648,స్త్రీలు-695(1343), 8వ వార్డు-పు-828, స్త్రీలు-887(1715), 9వ వార్డు-పు-598, స్త్రీ-805(1403), 10వ వార్డు-పు-627, స్త్రీలు-684(1311), 11వ వార్డు-పు-745, స్త్రీలు-877(1622), 12వ వార్డు-పు-866, స్త్రీలు-975(1841), 13వ వార్డు-పు-863, స్త్రీలు-992(1855), 14వ వార్డు-పు-810, స్త్రీలు-856(1666), 15వ వార్డు-669, స్త్రీలు-742,ఇతరులు ఒకరు(1412), 16వ వార్డు-పు-661, స్త్రీలు-660(1321), 17వ వార్డు-పు-779, స్త్రీలు-878(1657), 18వ వార్డు-పు-641, స్త్రీలు-715, ఇతరులు ఒకరు(1357), 19వ వార్డు-పు-681, స్త్రీలు-733(1414), 20వ వార్డు-పు-785, స్త్రీలు-845(1630), 21వ వార్డు-పు-703, స్త్రీలు-783(1486), 22వ వార్డు-పు-684, స్త్రీలు-751(1435), 23వ వార్డు-పు-683, స్త్రీలు-764(1447), 24వ వార్డు-పు-763, స్త్రీలు-869(1632), 25వ వార్డు-పు-777, స్త్రీలు-839(1616), 26వ వార్డు-పు-784, స్త్రీలు-863(1647), 27వ వార్డు-పు-719,స్త్రీలు- 846(1565), 28వ వార్డు-పు-827, స్త్రీలు-912(1739), 29వ వార్డు-పు-908, స్త్రీలు-1072(1980), 30వ వార్డు-పు-638, స్త్రీలు-689(1327), 31వ వార్డు-పు-598, స్త్రీలు-637(1235), 32వ వార్డు-పు-802, స్త్రీలు-838(1640), 33వ వార్డు-పు-586, స్త్రీలు-672(1258), 34వ వార్డు-పు-647, స్త్రీలు-713(1360), 35వ వార్డు-పు-677, స్త్రీలు-752, ఇతరులు ఒకరు(1430), 36వ వార్డు-పు-677, స్త్రీలు-702, ఇతరులు ఒకరు(1380), 37వ వార్డు-పు-645, స్త్రీలు-699(1344), 38వ వార్డు-పు-644, స్త్రీలు-667(1311), 39వ వార్డు-పు-790, స్త్రీలు-834(1624), 40వ వార్డు-పు-762, స్త్రీలు-828(1590) ఉన్నట్లు చెప్పారు. అత్యధికంగా 29వ వార్డులో 1980మంది ఓటర్లు ఉన్నట్లు చెప్పారు. అత్యల్పంగా 31వ వార్డులో 1235మంది ఓటర్లు ఉన్నట్లు కమిషనర్ రమేష్‌బాబు వివరించారు.

## టిడిపి ఎంపిటీసీ అభ్యర్థులకు భిఫారాలు అందజేత

**కొల్లిపర, అక్టోబరు 25 (ప్రభాతవార్త) :** తెనాలి నియోజకవర్గం కొల్లిపర మండలం నుండి టిడిపి తరపున పోటీ చేస్తున్న ఎంపిటిసి అభ్యర్థులకు ఆదివారం టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు శాఖమూరి నారాయణ ప్రసాద్, టిడిపి మండలాధ్యక్షులు భీమవరపు చీనకోటిరెడ్డి బీ ఫారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం ఉపాధ్యక్షుడు ఆదిమండ శివనాగమల్లేశ్వరరెడ్డి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కంచర్ల అమృతరాజు, నాయకులు ఆరిమండ రాధాకృష్ణారెడ్డి, ఉయ్యూరు శ్రీనివాసరెడ్డి, భీమవరపు కమల, శ్యామల మాధవి, భీమవరపు సునీత, భీమవరపు రమాదేవి, చంద్రిక, భీమవరపు లంక కోటిరెడ్డి, ఆరిమండ వెంకటరెడ్డి, ఆళ్ళ వీరారెడ్డి, భీమవరపు కిషోర్‌రెడ్డి, భీమవరపు ఎన్టీఆర్ కోటిరెడ్డి, టిడిపి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల నిర్వహణ పై అధికారుల సమీక్ష

**తెనాలి మున్సిపాలిటీ అక్టోబర్25(ప్రభాతవార్త):** తెనాలి పురపాలక సంఘ సాధారణ ఎన్నికల నిర్వహణకు సంబంధించి, పురపాలక సంఘ పరిధిలోని శ్రీరామకృష్ణ కవి కళాక్షేత్రంలో ఆదివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ఎలక్షన్ అథారిటీ అధికారి, మున్సిపల్ కమీషనర్ రామ అప్పలనాయుడు మాట్లాడుతూ, పోలింగ్ సామగ్రి పంపిణీ, ఎన్నికల సిబ్బంది విధుల కేటాయింపు, రూట్ నిర్వహణ, పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది సకాలంలో చేరుకోవడం, పోలింగ్ అనంతరం ఎన్నికల సామగ్రిని స్వీకరణ కేంద్రాలకు సురక్షితంగా చేర్చడం వంటి అంశాలపై తగిన సూచనలు జారీ చేశారు. తదుపరి, పంపిణీ మరియు స్వీకరణ కేంద్రాలలో విధులు



నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా, నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేసి, పోలింగ్ ప్రక్రియ సజావుగా, ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నవంబర్ 1వ తేదీ జరుగనున్న పోలింగ్ రోజున విధులు కేటాయించబడిన ప్రతి అధికారి, సిబ్బంది ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటిస్తూ, తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా, సమన్వయంతో నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జోనల్ అధికారులు, రూట్ అధికారులు, ఎన్నికల ఆఫీసర్లు, అడిషనల్ ఎన్నికల ఆఫీసర్లు, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్లు, సహాయక సిబ్బంది, పంపిణీ కేంద్రాలు మరియు రిసెప్షన్ కేంద్రాలకు విధులు కేటాయించబడిన అధికారులు మరియు ఇతర మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఒక అభ్యర్థి నామినేషన్ ఉపసంహరణ

### ఎన్నికల అధికారి విద్యాధర విజయలక్ష్మి

**పొన్నూరు, అక్టోబర్ 25,ప్రభాతవార్త:** పొన్నూరు మండలంలో ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు జరుగుతున్న తరుణంలో ఆదివారం మన్నవ ఎంపిటిసి స్థానానికి నామినేషన్ వేసిన అభ్యర్థి బండ్లమూడి అనూష తన నామినేషన్‌ను ఉపసంహరించు కుంటున్నట్లు లిఖితపూర్వంగా తెలిపినట్లు రిటర్నింగ్ అధికారి విద్యాధర విజయలక్ష్మి తెలిపారు. విజయలక్ష్మి నామినేషన్ చెల్లుబాటైనదేనని చెప్పారు. ఈ నెల 27వ తేదీ సాయంత్రం 3గంటల వరకు మాత్రమే నామినేషన్లు ఉపసంహరణకు గడువు ఉన్నట్లు తెలిపారు. అదేరోజున అభ్యర్థుల తొలి జాబితాలను విడుదల చేస్తామన్నారు. మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పన, శాంతిభద్రతలకు సంబంధించిన అన్ని చర్యలను చేపట్టినట్లు చెప్పారు. ఓటర్లు తమ ఓటును నిర్భయంగా వేసుకొనేవిధంగా అన్ని రకాల చర్యలు తీసుకున్నామన్నారు. ఓటర్లు ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులకు సహకరించి తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## తెనాలిలో టూ టౌన్ పరిధిలో పోలీసుల కవాతు

**తెనాలి మున్సిపాలిటీ అక్టోబర్25(ప్రభాతవార్త):** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా తెనాలి టూ టౌన్ పోలీసులు, పట్టణంలోని ఐతానగర్ ప్రాంతంలో,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా తెనాలి పట్టణంలో తెనాలి టూ టౌన్ సీఐ రవీంద్రబాబు సిబ్బందితో కలిసి పోలీస్ కవాతు నిర్వహించారు. పోలీసుల కవాతు ద్వారా ప్రజల్లో భద్రతా



భావాన్ని పెంపొందించడంతో పాటు, శాంతిభద్రతల పరిరక్షణపై పోలీసులు భరోసా కల్పించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉంటూ పటిష్టమైన భద్రతా చర్యలు చేపడుతోంది. ప్రజలందరూ సోదరభావంతో మెలగాలని, రాజకీయ విభేదాలతో గొడవలకు దిగకుండా సంయమనం పాటించాలని పోలీసులు సూచించారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైనా వెంటనే పోలీసులను సంప్రదించాలని, ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణకు పోలీసు యంత్రాంగానికి సహకరించాలని కోరారు.

## తమ ఓటు ఎక్కడుందో తెలుసుకోలేక పోతున్న ఓటర్లు

### అవగాహన సంస్థ విమర్శ

గుంటూరు కల్చరల్,అక్టోబర్ 25,ప్రభాతవార్త : ఈసారి జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు ఎక్కడుందో తెలుసుకునే విషయంలో చాలా ఇబ్బందులు పడే పరిస్థితి ఉందని రాష్ట్ర ఎన్నికల సంఘ వెబ్ సైట్‌లోని ఓటరు పోర్టల్‌లో ఎంత వెతికినా ఉపయోగం లేకుండా పోతుందని ఈ విషయంలో ఓటర్లు ఆందోళన చెందుతున్నారని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది.

## మద్యం విక్రయాలు ఎపి సురక్ష యాప్ ద్వారానే జరగాలి

### ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఇ.మారియబాబు



పొన్నూరు, అక్టోబర్ 25,ప్రభాతవార్త: మద్యం దుకాణదారులు, బార్ల నిర్వాహకులు మద్యం విక్రయాలను ఏపి సురక్షా యాప్ ద్వారా మాత్రమే జరపాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఇ.మారియబాబు ఆదేశించారు. ఆదివారం రాత్రి పట్టణంలోని మద్యం దుకాణాలను, బార్‌లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా షాపుల్లోని స్టాకు రిజిష్టర్లను పరిశీలించారు. స్టాకు వివరాలు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. మనిషికి మూడు మద్యం సీసాల కన్నా ఎక్కువ విక్రయించకూడదన్నారు.ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో షాపుల నిర్వాహకులు వచ్చిన స్టాకు, విక్రయాలు జరిపిన వివరాలను ప్రతి రోజు ఆరు గంటల లోపు స్థానిక ఎక్సైజ్ అధికారులకు తెలియజేయాలన్నారు. ఏ రాజకీయ పార్టీ నాయకులకు అయినా బల్క్‌గా మద్యం విక్రయాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. షాపుల్లో ఉన్న స్టాకును కూడా క్యూఆర్‌కోడ్ ద్వారా పరిశీలించారు. క్రయ విక్రయాలకు సంబంధించిన వివరాలను పక్కాగా నామోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మేడికొండ రమేష్, ఎస్సై శివరామప్రసాద్, తదితరులున్నారు.